నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 4-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక:170 పేజీలు:6 వెల: రూ.1/-

లక్ష్మీనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి

మహబూబ్‌నగర్, మార్చి 3: పుణ్యక్షేత్రం వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన మహిళా సామూహిక లక్ష్మీనారాయణ స్వామివారి పూజలకు శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. శుక్రవారం చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష వీక్షణలో స్వామివారి పూజలు చేయించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రపంచ శాంతి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టెం దేవాలయ వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాపరెడ్డి, కొత్త చంద్రారెడ్డి, సందడి రామచంద్రా రెడ్డి, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అనంత నరసింహారెడ్డి, నిత్యాన్నసత్రం అధ్యక్షులు వాసవిశ్వరయ్య, వట్టెం గ్రామ సర్పంచ్ అమృత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ కర్ణాటక సాహిత్య మందిరం పునర్నిర్మాణం కోసం రూ. 5 కోట్లు : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 3:హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకుని దశాబ్దాలుగా జీవిస్తున్న ఇతర రాష్ట్రాల, ప్రాంతాల వారి సాహిత్య, సంస్కృతీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వివిధ వర్గాలతో గంగా జమునా తహెజీబ్‌కు ప్రతీకగా కొనసాగుతున్న హైదరాబాద్ జీవన విధానాన్ని నిలుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ కృషి కొనసాగుతూనే వుంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

కన్నడిగుల కోసం హైదరాబాద్‌లో గల సాహిత్య వేదికను పునరుద్ధరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న కర్ణాటక వాసులు, అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ కాచిగూడలో గల కర్ణాటక సాహిత్య మందిరం పునర్నిర్మాణం కోసం రూ. 5 కోట్లను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు.

ఈ దిశగా చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను కేసీఆర్ ఆదేశించారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కమ్యునిటీ అవసరాల కోసం వినియోగించుకునే విధంగా మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకు సీఎం సూచించారు. కాగా తమ విజ్ఞప్తి మేరకు రూ. 5 కోట్లను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, శుక్రవారం నాడు ప్రగతి భవన్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, మార్చి 3: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చుచేస్తుందని, కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమం,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని 28వ డివిజన్ అశోక్ నగర్ దుర్గమ్మ గడ్డలో కోటి రూపాయలతో నిర్మిస్తున్న పాఠశాల భవనానికి మంత్రి భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మన బస్తీ–మన బడి ద్వారా పూర్వ వైభవం తీసుకు వస్తున్నామని అన్నారు. దుర్గమ్మ గడ్డ పాఠశాలలో కోటి 35 లక్షల రూపాయలతో రెండు అంతస్తుల భవనం,కాంపౌండ్ వాల్, తాగునీరు, టాయిలెట్, కిచెన్ తో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.

కరీంనగర్‌లో రాజకీయాలకతీతంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణాలు పూర్తయితే ప్రపంచంలోనే పర్యాటక కేంద్రంగా కరీంనగర్ విరాజిల్లుతుందన్నారు.

ఇక్కడి వారికి ఉపాధి అవకాశాలు పెరిగి పిల్లల భవిష్యత్ బంగారు మయమవుతుందన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ లో భాగంగా ప్రపంచంలో మూడవది ఇండియాలో మొదటిదైన బిగ్ ఐలాండ్ ఫౌంటెన్ ను 69 కోట్లతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నగరానికి సరికొత్త శోభను తీసుకువచ్చేందుకు ఆధునిక డిజైన్లతో 13 ఐలాండ్ లను నిర్మిస్తున్నామని అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ను 2వ గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

మానేరు రివర్ ఫ్రంట్ లో భాగంగా కరీంనగర్ లో హోటల్ పెడుతామంటూ తాజ్ గ్రూప్ ముందుకు వస్తుందన్నారు. శాంతి భద్రతలు బాగుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, నగర మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, సుడా డైరెక్టర్ యూసుఫ్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాన్ నవీన తదితరులు పాల్గొన్నారు.

సంధ్యరాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఖమ్మం, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మహిళా శిశుసంక్షేమశాఖ జిల్లామహిళా సంక్షేమ అధికారి సంధ్యరాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారం రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు 4 కేజీబీవీ పాఠశాల నందు పందిళ్లపల్లి పాఠశాలలో లింగ సమానత్వంపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంఎస్ కె సిబ్బంది మాట్లాడుతూ..సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలను విస్మరించి అభివృద్ధి సాధించడం సాధ్యం కాదని, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధితో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతుందని చెప్పారు. ఆడపిల్ల చదువు ఇంటికి సమాజానికి వెలుగు అని అన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, మహిళలు ఎదురుకొంటున్న సమస్యలను తెలుసుకొని పరీక్షించడమే కాకుండా వారికి రక్షణగా మహిళా కమిషన్ నిలుస్తుందన్నారు. ఆడ మగ అంటూ బేధాభిప్రాయంతో పిల్లలను పెంచకూడదని సమన హక్కు కల్పిస్తూ పెంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉందన్నారు. కార్యక్రమం అనంతరం పందిళ్లపల్లి పాఠశాల విద్యార్థుల చేత రంగోళి, డిబేట్, డ్రాయింగ్, సింగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈయంఎస్ కె సిబ్బంది ఎస్.డి సమ్రీన్, వగిడిపల్లి ప్రమీల, సఖీ అడ్మిన్ సరిత, సుమలత, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదీయ కళాశాలపై కక్ష సాధింపు సరికాదు

–ట్రాక్టర్ కొనుగోలుకు 6 లక్షలు చెల్లించాము

–50 లక్షలు కావాలంటూ బారుగూడెం సర్పంచ్ వేధింపులు

–విలేకరుల సమావేశంలో మహమ్మదీయ కళాశాల ప్రిన్సిపాల్ ఆవేదన

ఖమ్మం, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం, బారుగూడెంలో మహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీచే నిర్మించిన కళాశాలకు సంబంధించిన ఆస్తి పన్నును 6 లక్షల రూపాయలను బారుగూడెం గ్రామపంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు విషయమై చెల్లించడం జరిగిందని, అయినా కూడా 50 లక్షలు కావాలంటూ బారుగూడెం సర్పంచ్ పల్లెర్ల పాండయ్య వేధింపులకు గురిచేస్తున్నాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డి. జీవన్ మణిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కళాశాల నిర్మాణ సమయంలో గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు కోసం 6 లక్షలు చెల్లించామని, మిగతా సొమ్ము మాఫీ చేస్తామని డిసెంబర్ 23, 2019న గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన పత్రాలు మా వద్ద ఉన్నాయని తెలిపారు. పన్ను చెల్లింపు విషయం ఆనాటితోటే ముగిసిందని, కానీ తమకు 50 లక్షలు కావాలంటూ నిత్యం వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ కళాశాల ప్రహరీ గోడను కూల్చివేస్తామని, కళాశాలకు వచ్చే విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, తమ సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. జి ప్లస్ ఫోర్ భవన నిర్మాణానికి ఆనాడే పన్నులు చెల్లించడం జరిగింది. కానీ ఒకే ఒక్క భవనానికి జి ప్లస్ టు, మిగతా భవనాలకు జి ప్లస్ వన్ పరిధిలో మాత్రమే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. జి ప్లస్ ఫోర్ నిర్మాణం చేపట్టనప్పటికీ అక్రమ వసూళ్లకు పాల్పడేందుకు 50 లక్షల రూపాయలు డిమాండ్ చేయడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వెలిబుచ్చారు. దీనిని మనసులో పెట్టుకొని తమ కళాశాల ప్రహరీ పక్కన ఉన్న హరితహారం మొక్కలు తొలగించారని, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో తమపై తప్పుడు కేసులతో బనాయిస్తున్నారన్నారు. ఇదే అంశంపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సర్పంచ్ మరికొందరు వ్యక్తులు తమపై చేసే వేధింపులను అరికట్టాలని, విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

ఇండోర్ పిచ్ పేలవంగా ఉంది.. మూడు డీమెరిట్ పాయింట్లు విధించిన ఐసీసీ

న్యూఢిల్లీ, మార్చి 3: బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టుకు వేదికైన ఇండోర్ పిచ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. మూడు రోజుల్లోనే టెస్టు మ్యాచ్ ముగిసిన ఈ పిచ్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) స్పందించింది. ఇండోర్ పిచ్ చాలా పేలవంగా ఉందని ఐసీసీ తెలిపింది. అంతేకాదు మూడు డిమెరిట్ పాయింట్లు విధించింది. ఇండోర్ పిచ్ ఐసీసీ పిచ్, ఔటఫీల్డ్ నియమావళి ప్రకారం లేకపోవడం మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ గమనించాడు.

మ్యాచ్ అనంతరం అతను భారత్, ఆస్ట్రేలియా జట్ల కెప్టెన్లు, మ్యాచ్ ఆఫీషియల్స్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత ఐసీసీకి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాడు. క్రిస్ బ్రాడ్ రిపోర్టును ఐసీసీ బీసీసీఐకి పంపించింది. ఐసీసీ మూడు డీమెరిట్ పాయింట్లు విధించడంపై బీసీసీఐ అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఒకవేళ అప్పీల్ చేసుకునేందుకు 14 రోజుల సమయం ఉంది.

ఆరంభం నుంచే..

ఇండోర్ పిచ్ చాలా పొడిగా ఉంది. బ్యాటర్లకు, బౌలర్లకు ఒకే విధంగా అనుకూలించ లేదు. ఆరంభం నుంచే స్పిన్నర్లకు సహకరించడం మొదలు పెట్టింది. ఇన్నింగ్స్ ఐదో బంతి పిచ్‌ను దెబ్బతీసింది. ఆ తర్వాత మరిన్ని బంతులు కూడా పిచ్ స్వరూపాన్నిదెబ్బతీశాయి. దాంతో, బంతి స్వింగ్ కాలేదు. అంతేకాదూ మ్యాచ్ ఆసాంతం బంతి అనూహ్యంగా బౌన్స్ అయింది అని బ్రాడ్ తన నివేదికలో వెల్లడించాడు. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆసీస్ ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్‌కు చెలరేగిపోయాడు. 11 వికెట్లు పడగొట్టి భారత్‌ను దెబ్బ తీశాడు.

మూడో టెస్టులో టీమిండియా అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆస్ట్రేలియా చేతిలో 9 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. 2012 నవంబర్ తర్వాత సొంత గడ్డపై భారత్‌కు ఇది టెస్టుల్లో తొలి ఓటమి కావడం విశేషం. 76 పరుగుల లక్ష్యంతో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా తొలి సెషన్‌లోనే విజయం సాధించింది. మార్నస్ లబుషేన్ (28), ఓపెనర్ ట్రావిస్ హెడ్ (49) ధనాధన్ ఆడి మ్యాచ్ ముగించారు. 11 వికెట్లు తీసిన నాథన్ లియాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ విజయంతో, నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ బోణీ కొట్టింది. భారత్ 2–1తో ఆధిక్యంలో ఉంది. అహ్మదాబాద్ స్టేడియంలో మార్చి 9న నాలుగో టెస్టు జరగనుంది.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి : ఎమ్మెల్యే మదన్ రెడ్డి

మెదక్, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్య ప్రజల బ్రతుకులు చిన్నా భిన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అంతేగాక పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో అన్ని రకాల వస్తువుల పై భారం పడి ధరలు ఆకాన్నంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేది బోయి భారీ ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ప్రజలు గద్దె దింపుతారని అన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించాలి : జోగులాంబ గద్వాల కలెక్టర్

జోగులాంబ గద్వాల, మార్చి 3: మహబూబ్ నగర్, రంగా రెడ్డి, హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎన్నికల ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ , మైక్రో అబ్జర్వర్లలతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ముఖ్యమని అన్నారు.

అధికారులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి , సహాయ రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. జిల్లాలో 877 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో 11 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 13 మంది ప్రిసైడింగ్ అధికారులు , 13 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు , 12 మంది మైక్రో అబ్జర్వర్లు , ఆరుగు సెక్టోరియల్ అధికారులను నియమించామని పేర్కొన్నారు. ఈ నెల 12 న ఎన్నికల సామగ్రీతో రూట్ వారీగా వెళ్లాలని వివరించారు.

ఈ నెల 13 న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఓటు 1,2,3,4 ప్రకారంగా ప్రిఫరేన్సు ఓటు వేయవచ్చన్నారు. బ్యాలెట్ పేపర్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు , పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలట్ బాక్సులు రిసిప్షన్ కేంద్రానికి చేరే వరకు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి చదువుకోవాలి : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, మార్చి 3:నేరం జరిగిన తర్వాత నేరస్థులను శిక్షించడం కంటే.. నేరం జరగకూడదనే లక్ష్యంగా ముందు చూపుతో పోలీసు అధికారులు ఏర్పాటు చేసిన ప్రేరణ అనే కార్యక్రమం అభినందనీయం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు, హోం లోన్ యాప్‌లు, కెరీర్ గైడెన్స్‌పై యువతకు అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ప్రేరణ 2023 కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేరాలు జరగకుండా ప్రేరణ లాంటి కార్యక్రమాలు చేపట్టిన కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు అభినందించారు. గత ప్రభుత్వాల హయాంలో చదువుకునే స్తోమత లేక ఎంతోమంది చదువుకు దూరమైన పరిస్థితిలు ఉండేవన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వంలో ప్రైవేటు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఆనాడు చదువుకునే కోరికను చంపుకొని సంఘ విద్రోహక శక్తులుగా మారిన రోజులు ఉండేవని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రోజులు మారాయనీ, చదివించే స్తోమత లేకపోయిన ప్పటికీ తమ బిడ్డలు గొప్పగా చదువుకోవాలని ప్రతి తల్లిదండ్రులు రాత్రి పగలు కష్టపడి తమ పిల్లలను గొప్ప చదువులు చదివిస్తున్నారనీ తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి చదువుకోవాలనీ, తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూసినప్పుడే మీ జన్మకు సార్థకత లభిస్తుందన్నారు. ప్రతి దాంట్లో అడ్వాంటేజ్, డిసడ్వాంటేజ్ రెండు ఉంటాయనీ, ప్రతి దానిని మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలే తప్ప చెడు కోసం కాదని సూచించారు.

మద్యం మత్తులోనే 80 శాతం నేరాలు..

సెల్ ఫోన్లతో మంచి చెడు రెండు ఉంటాయనీ, మంచి కోసం వినియోగించుకోవాలనీ సూచించారు. నేటి రోజుల్లో 80 శాతం నేరాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయని తెలిపారు. మద్యంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనీ, మత్తు పదార్థాలకు బానిసలై బంగారం లాంటి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని సూచించారు. సమైక్య పాలనలో ఉన్నత చదువులు చదువుకున్న.. ఉద్యోగం రాక.. ఉపాధి లేక.. దుబాయ్, సౌదీ లాంటి దేశాలకు వలస పోయే పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. కానీ స్వయం పాలనలో కేసీఆర్ సీఎంగా గద్దెనెక్కిన తర్వాత.. పెద్ద పెద్ద కంపెనీలను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారనీ అన్నారు.

సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలి..

మనం సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలి కాని? సమాజానికి హానికరంగా మారరాదనీ సూచించారు. ఒక వైద్యుడు ఫెయిల్ అయితే రోగి మరణిస్తాడనీ అదే ఒక ఇంజనీర్ ఫెయిల్ అయితే బ్రిడ్జి కూలిపోతుందనీ కానీ ఒక పొలిటిషన్ ఫెయిల్ అయితే సమాజమే కుప్పకూలుతుందనీ అన్నారు.

నేటి యువత రాజకీయాల్లోకి వచ్చి రాణించాలనీ అన్నారు. పోలీసులు ప్రేరణ కార్యక్రమాన్ని ఇక ముందు కూడా కొనసాగిం చిన యువతను చైతన్య వంతులను చేసి సన్మార్గంలో నడిపించడానికి దోహదపడాలని మంత్రి గంగుల కమలాకర్ ఆకాంక్షించారు.

మార్క్ ఫెడ్‌ను బలోపేతం చేయాలి

–రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

–జీవ సేంద్రీయ ఎరువులు మరియు ద్రవ రూప ఎరువుల సరఫరా అవకాశాలపై చర్చ

హైదరాబాద్ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మార్క్ ఫెడ్ యొక్క "నూతన వ్యాపార ప్రతిపాదనలపై" హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు గారు, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి గారు, పాలకవర్గ సభ్యులు రంగారావు గారు, విజయ్ కుమార్ గారు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.యాది రెడ్డి గారు, జనరల్ మేనేజర్ బి.విష్ణువర్ధన్ రావు గారు తదితరులు పాల్గొన్నారు

చరిత్రలో నేటినిజం



యువతకు భద్రత స్పృహను కలిగించలేమా?.!

(04 – 10 మార్చి "జాతీయ భద్రతా వారోత్సవాలు" సందర్భంగా)

'జీవితం అమూల్యమైంది, అనుక్షణం భద్రతా స్పృహను కలిగి ఉందాం' అనే నినాదాన్ని నిత్యం మననం చేసుకుంటూ సురక్ష కవచాలు ధరించి జీవనయానం చేద్దాం. భోపాల్ గ్యాస్ దుర్ఘటన, పరిశ్రమల్లో విషవాయువులు లీక్ కావడం, రైలు పట్టాలు తప్పడం, విమానాలు కుప్పకూలడం, బస్సు ప్రమాదాలు ఎదురుకావడం లాంటివి భద్రత లోపాలను వేలెత్తి చూపుతున్నాయి. రోడ్డు ప్రయాణాలు, రైలు ప్రయాణాలు, విమానయానాలు, పని క్షేత్రంలో జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ అడుగులు లాంటి సందర్భాల్లో భద్రతా చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల, యాజమాన్యాల కనీస బాధ్యత. ఇసుమంత నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కూడా ప్రాణాపాయం ముంగిట నిలుపుతుందని గత అనుభవాలు తెలుపుతున్నాయి.

భారత జాతీయ భద్రత మండలి వ్యవస్థాపక దినం (04 మార్చి):

మానవ జీవన విలువలు తెలుసుకుంటూ భద్రత చర్యలు తీసుకోవలసినే కనీస అవగాహనలను కలిగించుటకు ప్రతి ఏట 04 మార్చి రోజున దేశవ్యాప్తంగా "జాతీయ భద్రతా దినం(నేషనల్ సేఫ్టీ డే)" నిర్వహించుటతో పాటు మార్చి 04 – 10 వరకు "జాతీయ భద్రతా వారోత్సవాలు(నేషనల్ సేఫ్టీ వీక్)" పాటించుట ఆనవాయితీగా మారింది. రోడ్డు, కార్యాలయ, పని క్షేత్రాల్లో భద్రత అవసరాన్ని సామాన్య జనులకు వివరించడానికి జాతీయ భద్రతా దినోత్సవం/ వారోత్సవాలు నిర్వహించుట అనివార్యమైంది. భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ 04 మార్చి 1966న ఏర్పాటైన 'భారత జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)' సందర్భానికి గుర్తుగా 1972 నుంచి ప్రతి ఏట 04 మార్చిన జాతీయ భద్రత దినం పాటించుట జరుగుతోంది.

జాతీయ భద్రతా దినం–2023 నినాదం:

జాతీయ భద్రతా దినం–2023 నినాదంగా "యువతపై దృష్టి కేంద్రీకరిస్తూ భద్రతా సంస్కృతిని అభివృద్ధి చేద్దాం (నర్చర్ యంగ్ మైండ్స్, డెవలప్ ఏ సేఫ్టీ కల్చర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. జాతీయ భద్రత దినం/వారం–2023 వేదికగా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ (సేఫ్టీ, హెల్త్, ఎన్విరాన్‌మెంట్ = యస్‌హెచ్‌ఈ) ఉద్యమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేశారు. దేశవ్యాప్తంగా విస్తరించిన పరిశ్రమల్లో కార్మికుల సురక్ష, కంపెనీల్లో ఉద్యోగుల ఆరోగ్యకర వాతావరణం, ప్రయాణ వ్యవస్థల్లో యాజమాన్యాల భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవడాన్ని తప్పనిసరి చేయుటకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు, ఉద్యోగులు నడుం బిగించాలి. భద్రత పట్ల పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంపూర్ణ అవగాహన, భద్రత సంస్కృతిని పెంపొందించుట సమాజంలోని విజ్ఞుల కనీస బాధ్యత అని మరువరాదు. భద్రత ప్రాధాన్యతతో పాటు సేఫ్టీ ప్రోటోకాల్స్ పట్ల విద్యార్థులకు పలు రకాలైన పోటీలు, నిపుణులతో ఉపన్యాసాలు, సదస్సులు, చర్చలు, నినాదాలు, కరపత్రాలు, అత్యవసర భద్రత డ్రిల్స్, రేడియో/టీవీ/ప్రింట్/సోషల్ మీడియా కార్యక్రమాలు లాంటివి నిర్వహించుట సముచితంగా ఉంటుంది.

భద్రత చర్యల్లో అలసత్వం ప్రాణాంతమని, స్వల్ప చర్యలు సకల జనులకు సంక్షేమదాయకమని గుర్తుంచుకోవాలి. భద్రతా లోపాల ఫలితంగా జరిగిన దుర్ఘటనలు మనకు గుణపాఠం కావాలి, సురక్ష ప్రాముఖ్యతను గుర్తు చేయాలి. సురక్షిత జీవితాలకు వ్యక్తిగత/వ్యవస్థాగత/ప్రభుత్వాలు చురుకైన పాత్రలను పోషించాలి. తెలుసుకోవడం కనీస బాధ్యతని, అజ్ఞానం క్షంతవ్యం కాదని తెలుసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఒకే దెబ్బకు రెండు పిట్టలు

–కేసీఆర్ ఈటలను బుక్ చేసిన రేవంత్ రెడ్డి..

హైదరాబాద్ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా.. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ బీజేపీలపై ఒకేసారి గురి పెట్టారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని చీకటి ఒప్పందాలు చేసుకొని ప్రజలను దోచుకుంటున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఆ పార్టీలో కీలక మంత్రిగా కొనసాగిన ఈటల రాజేందర పై చార్జ్ షీట్ ను విడుదల చేస్తూ.. అటు కేసీఆర్ ను ఇటు ఈటల రాజేందర్ ను అడ్డంగా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్ అనేక అక్రమాలకు పాల్పడినా కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ.. అటు కేసీఆర్ ను జైల్లో పెడుతానని ప్రసంగాలు చేస్తున్న బండిసంజయ్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈటల రాజేందర్ బీఆర్ఎస్ లో ఉన్నంత కాలం అనేక అక్రమాలకు పాల్పడ్డారని 9 అంశాలతో కూడిన జాబితాను చదివి వినిపించారు. దీంతో ఈ రెండు పార్టీలపై ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

తెలంగాణ కాంగ్రెస్ ఇన్నాళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన తప్పులు ఇవి అంటూ ఒక్కో శాఖపై చార్జీషీట్ ను రిలీజ్ చేసింది. ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సైతం పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ వివరాలను బయటపెట్టింది. బీఆర్ఎస్ లో మంత్రిగా కొనసాగిన ఈటల రాజేందర్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. 2021 ఉప ఎన్నిక ద్వారా ఆయన మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఈటల రాజేందర్ బీఆర్ఎస్ లో కొనసాగినంత కాలం అనేక అక్రమాలకు పాల్పడ్డారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తన అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకే బీజేపీలో చేరారని అన్నారు. ముఖ్యంగా తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బియ్యం స్కాం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు తమను మోసం చేశారని రైసుమిల్లర్లే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు తన పౌల్ట్రీ నుంచి అధిక ధరకు గుడ్లు సరఫరా చేశారని ఇలా కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్యాస్ ప్లాంట్ జాతీయ రహదారుల నిర్మాణాల్లో ఈటల భారీగా కమీషన్లు తీసుకున్నారన్నారు. ప్రజల కోసం ఈటల రాజేందర్ ఎలాంటి పోరాటాలు చేయలేదని తన అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు బీజేపీలో చేరానని అన్నారు. ఇక ఉప ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వలేదని ఆసుపత్రి సిబ్బందిని వేధించి ఓ ఉద్యోగి మరణానికి కారణమయ్యాడని చార్జిషీట్ లో పేర్కొన్నారు. కోటి రూపాయల లంచం తీసుకొని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కు సీటు కట్టబెట్టారని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో మంత్రి ఇన్ని అక్రమాలకు పాల్పడినా ఎందుకు చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆయన భూ కుంభకోణానికి పాల్పడ్డారని హడావుడి చేసి ఆ తరువాత సైలెంట్ ఎందుకయ్యారంటున్నారు. దీనిని భట్టి చూస్తే కేసీఆర్ ఈటల రాజేందర్ ఎక్కడున్నా ఒక్కటేనని ఆరోపించారు. పైకి వీరు ప్రత్యర్థుల్లా కనిపిస్తున్నాచీకటి ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. మొన్నటి వరకు తెలంగాణ ప్రభుత్వ శాఖల్లోని తప్పిదాలను బయటపెట్టిన కాంగ్రెస్ మొదటిసారి ఓ ఎమ్మెల్యేపై చార్జీషిట్ బయటపెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అదీ బీజేపీ ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ను టార్గెట్ చేయడంతో అటు బీఆర్ఎస్ లోనూ తీవ్ర చర్చ సాగుతోంది. ఈ తరుణంలో రెండు పార్టీల నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

జార్ఖండ్‌లో మెగా రోజ్‌గార్ మేళా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ ముండా

న్యూఢిల్లీ, మార్చి 3:2023 మార్చి 4వ తేదీన సరైకేలా జిల్లాలోని కాశీ సాహు కళాశాలలో ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎస్డీసీ) నిర్వహించే అప్రెంటీస్‌షిప్ రోజ్‌గార్ మేళా (జాబ్ మేళా) నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ ముండా ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించనున్నారు. మెగా జాబ్ మేళా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యానికి ఒక ప్రత్యేక ఉదాహరణగా ఉంటుంది. ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీలు హాజరవుతాయి. గిరిజన యువత ద్విచక్ర మరియు నాలుగు చక్రాల వాహనాలకు శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు కావడానికి ఉద్యోగ అవకాశాలను అందిస్తారు. ఈ మేళాకు సమీప ప్రాంతాల నుంచి వేలాది మంది గిరిజన అభ్యర్థులు హాజరవుతారని అంచనా. జాబ్ మేళా జార్ఖండ్‌లోని విద్యార్థులకు మరియు ఆటోమోటివ్ రంగానికి ఒక ముఖ్యమైన కార్యక్రమం. గిరిజన విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు కంపెనీలు తమ యూనిట్లకు సరైన ప్రతిభను కనుగొనడానికి ఒక వేదికను అందిస్తుంది, గిరిజన యువతకు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి సరైన అవకాశాలను అందిస్తుంది. సెప్టెంబర్ 2022లో, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇలాంటి రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది.. ఖుంటి, సరైకేలా, చైబాసా మరియు సిమ్‌డేగాలో 2–రోజుల పాటు ఇలాంటి రిక్రూట్ మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఖుంటికి చెందిన 488 మంది బాలికలలో 387 మంది, సరైకేలా నుండి 331 మంది బాలికలలో 152 మంది, సిమ్‌డెగా నుండి 1071 మంది బాలికలలో 846 మంది మరియు చైబాసా నుండి 715 మంది బాలికలలో 513 మంది రిక్రూట్ మెంట్ డ్రైవ్‌లో అర్హత సాధించారు, వీరు తమిళనాడు.హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు పొందారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి జన్మదినం పురస్కరించుకొని సేవా పఖవాడా జరుపుకుంటున్న సందర్భంగా గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా కృషితో ఈ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గొప్ప స్పందన లభించింది మరియు జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల నుండి 2600 మందికి పైగా బాలికలు మరియు యువతులు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు, 2 రోజుల్లో 1898 మంది బాలికలు ఎంపికయ్యారు. జార్ఖండ్ మరియు దేశంలోని ఇతర గిరిజన ప్రాంతాలలో ఆటోమోటివ్ రంగం వృద్ధికి తోడ్పడటానికి భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ఆశిస్తున్నారు.

ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిన పవన్ కల్యాణ్

– పొగడ్తలతో ముంచెత్తుతున్న వైసీపీ శ్రేణులు

విజయవాడ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ; దేశవిదేశాల నుంచి ప్రకృతి అందాలతో అలరారే విశాఖ నగరానికి వస్తున్న పెట్టుబడిదారులందరికీ జనసేన స్వాగతం పలుకుతోంది. మా శక్తివంతమైన, అనుభవం కలిగిన ఆంధ్రప్రదేశ్ యువత మిమ్మల్ని మెప్పిస్తారని భావిస్తున్నాను. ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి మంచి భవిష్యత్తు. మన యువతకు ఉపాధిని అందించే అవకాశం కల్పించడం తోపాటు ఇన్వెస్టర్లు కూడా తమ పెట్టుబడులకు తగిన ప్రతిఫలం పొందుతారని ఆశిస్తున్నాను' అని పవన్ ట్వీట్ చేశారు.

హృదయపూర్వక విన్నపం..!

' ఏపీలో ఆర్థికవృద్ధికి ఉన్న అవకాశాలు, శక్తివంతమైన మానవ వనరులు, ఖనిజ సంపద, సముద్రతీరం వంటి వాటిని ఇన్వెస్టర్లకు సవివరంగా వివరించండి. రివర్స్ టెండరింగ్, మధ్యవర్తుల కమీషన్లు వంటి అడ్డంకులు ఏవీ లేకుండా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించండి!. ఈ సమ్మిట్ ఆలోచనలను కేవలం వైజాగ్‌కే పరిమితం చేయకండి. తిరుపతి, అమరావతి, అనంతపురం, కాకినాడ, శ్రీకాకుళం, ఒంగోలు, నెల్లూరు, కడప.. ఆంధ్రప్రదేశ్ లోని ఇతర ప్రాంతాలలో ఉన్న అభివృద్ధి అవకాశాలను కూడా ఇన్వెస్టర్లకు వివరించండి. దీన్ని కేవలం ఒక నగరానికే పరిమితం చేయకుండా ఏపీ మొత్తానికి నిజమైన ఇన్వెస్టర్ల సమ్మిట్ లాగా మార్చండి' అని పవన్ విన్నవించారు.

సంపూర్ణ మద్దతు..!

చివరిగా.. రానున్న రెండు రోజుల్లో ప్రభుత్వంపై జనసేన ఎలాంటి విమర్శలకు చోటివ్వదని.. ఇన్వెస్టర్ల సమ్మిట్ విషయంలో ప్రభుత్వం ఎటువంటి రాజకీయ విమర్శలు చేయమని స్పష్టం చేశారు పవన్. పెట్టుబడుల ఆకర్షణ అంశంలో ప్రభుత్వానికి జనసేన సంపూర్ణ మద్దతును అందిస్తోందన్నారు. ఇన్వెస్టర్ల సమ్మిట్ సందర్భంగా ప్రభుత్వానికి పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయం కంటే రాష్ట్రం మిన్న చివరిగా సేనాని తెలిపారు.

మొత్తానికి చూస్తే.. పవన్ ట్వీట్‌ను చూసిన ఆయన వీరాభిమానులు, జనసేన కార్యకర్తలే కాదు వైసీపీ శ్రేణులు సాదరంగా స్వాగతించాయి. ఆయన ట్వీట్స్‌కు చాలా చక్కగా రిప్లయ్‌లు కూడా ఇస్తున్నాయి. 'ఇప్పుడు మీరు నిజమైన రాజకీయ నేత అనిపించుకున్నారు' సార్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొదట్నుంచీ మీ నుంచి ఇలాంటివే కోరుకుంటున్నామని ఇంకొందరు వైసీపీ వీరాభిమానులు మెచ్చుకుంటున్నారు.

గుజరాత్ విశ్వవిద్యాలయంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సస్టైయినబిలిటీ

న్యూఢిల్లీ, మార్చి 3:గుజరాత్ విశ్వవిద్యాలయంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సస్టైయినబిలిటీ నిర్వహించిన కాశ్మీర్ మహోత్సవ్ ను ఉద్దేశించి కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శతాబ్దాలుగా భారతదేశం సహజీవనం ద్వారా ముందుకు సాగుతోందని, భిన్నత్వంతో నిండిన దేశంలో సహజీవనాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అనేక కార్యక్రమా తో పాటు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' అనే మూల మంత్రాన్ని అందించారని శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో పేర్కొన్నారు. విభిన్న సంస్కృతులు, భాషలు, వంటకాలు, వస్త్రధారణ మన బలమని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ " భావనను జీవన మంత్రంగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారని శ్రీ షా తెలిపారు.

కాశ్మీర్ అనేక సంస్కృతుల సమ్మేళనం అని, భరతమాత కిరీటంలో ఒక ఆభరణమని కేంద్ర హోం, సహకార మంత్రి అన్నారు. కశ్మీర్ లో చోటుచేసుకుంటున్న మార్పులు కశ్మీర్ బిడ్డలకే కాదు, దేశంలోని మొత్తం యువతకు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. గత ఏడాది సుమారు 1.80 కోట్ల మంది పర్యాటకులు కాశ్మీర్ ను సందర్శించారని, వారు కశ్మీరియత్ ,కాశ్మీర్ సంస్కృతిని తెలుసుకున్నారని, మంచి సందేశంతో తిరిగి వెళ్లారని శ్రీ షా అన్నారు.

ఒకప్పుడు కశ్మీర్ లో బాంబు పేలుళ్లు, దాడులు, రాళ్లు రువ్వే ఘటనలు జరిగేవని, కానీ నేడు మోదీ నాయకత్వంలో వచ్చిన మార్పుల వల్ల కశ్మీర్ యువత చేతిలో పుస్తకాలు, ల్యాప్ టాప్ లు ఉన్నాయని, స్టార్టప్ ల పట్ల వారికి కొత్త ఆలోచన ఉందని, ప్రపంచ యువతకు సవాలు విసరగల సామర్థ్యం ఉందని ఆయన అన్నారు. కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370, 35ఏలను తొలగించిన తర్వాత తొలిసారిగా ప్రజాస్వామ్యం అట్టడుగు స్థాయి వరకు చేరుకుందన్నారు.

నేడు 30,000 మందికి పైగా ప్రజాప్రతినిధులు కాశ్మీర్ పంచాయితీ వ్యవస్థలో పనిచేస్తున్నారని చెప్పారు. గత తొమ్మిదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన మార్పులతో యావత్ దేశం సంతోషంగా ఉందన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి వ్యవస్థతో, నిరుపేద భారతీయుడిని ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించడానికి ప్రయత్నిస్తున్నారని శ్రీ అమిత్ షా అన్నారు.

గుజరాత్ యూనివర్సిటీ సర్దార్‌వల్లభాయ్ పటేల్ , డాక్టర్ విక్రమ్ సారాభాయ్ , శ్రీ నరేంద్ర మోదీల విశ్వ విద్యాలయం అని, దేశ నిర్మాణానికి సేవలు అందించిన ఎందరో మహనీయులను ఈ విశ్వవిద్యాలయం తయారు చేసిందని ఆయన అన్నారు.

దేశంలోనే తొలి ఇన్నోవేషన్ పార్క్ ను గుజరాత్ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 300కు పైగా స్టార్టప్ లకు మద్దతు ఇస్తోందని, గుజరాత్ లోని అమూల్ కోఆపరేటివ్ సొసైటీ 28 లక్షల మంది మహిళల కృషితో సజావుగా పనిచేస్తోందని, దాని వార్షిక టర్నోవర్ రూ. 60,000 కోట్లుగా ఉందని శ్రీ అమిత్ షా చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ఇటీవల జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం వచ్చే మూడేండ్లలో దేశంలోని రెండు లక్షల పంచాయతీల్లో మల్టీడైమెన్షనల్ ప్రాథమిక సహకార పరపతి సొసైటీల (పీఏసీఎస్) ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఇవి పంచాయతీలకు గ్రామీణాభివృద్ధిలో కొత్త కోణాలను అందిస్తాయని, ఈ బహుళార్థసాధక పీఏసీఎస్ లను క్షేత్రస్థాయిలో నిర్వహించేందుకు సహకార మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోందన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ఉన్న యువతకు అనేక వేదిక లను అందించారని శ్రీ అమిత్ షా అన్నారు. యువతలోని శక్తికి, ప్రతిభకు ప్రపంచ వేదికను కల్పించే వేదిక 'స్కిల్ ఇండియా' అని ఆయన అన్నారు.

అనేక కొత్త ఐటీఐలలో 4 వేల సీట్లు సృష్టించామని, 15 వేల ఐటీఐలలో 126 స్ట్రీమ్ లలో 20 లక్షల మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. 'స్టార్టప్ ఇండియా' కింద 70,000కు పైగా స్టార్టప్ లు తమ ఎకోసిస్టమ్ ను బలోపేతం చేసుకుంటున్నాయని, అయితే 2016లో వాటి సంఖ్య కేవలం 724 మాత్రమేనని శ్రీ షా అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'స్టార్టప్ ఇండియా' పథకం ప్రారంభించిన తరువాత 70,000 కు పైగా స్టార్టప్ లు ఏర్పాటయ్యాయని, వీటిలో 44 శాతం స్టార్టప్ లను అమ్మాయిలు, మహిళలు నడుపుతున్నారని శ్రీ షా తెలిపారు. ఇవి కాకుండా 100కు పైగా స్టార్టప్ లు యూనికార్న్ క్లబ్ లో చేరగా, 45 శాతం స్టార్టప్ లు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఉన్నాయి.

కశ్మీర్ లో కూడా స్టార్టప్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని శ్రీ అమిత్ షా యువతకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2015 లో 'మేక్ ఇన్ ఇండియా' పథకాన్ని ప్రారంభించారని, దీని ఫలితంగా 2022 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వాణిజ్య ఎగుమతులు 400 కోట్ల డాలర్లను దాటాయని ఆయన అన్నారు. పీఎల్ఐ పథకం కింద 12 రంగాల్లో రూ. 3 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. భారతదేశ యువతకు 'పేటెంట్ రిజిస్ట్రేషన్' కోసం అనేక సౌకర్యాలు కల్పించామని శ్రీ షా చెప్పారు.

2013–14లో భారత్ నుంచి కేవలం 3000 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, ప్రస్తుతం భారత్ నుంచి ఏటా 24 వేల దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి దేశ యువత కోసం ముద్ర యోజన, డిజిటల్ ఇండియా మిషన్ , ఫిట్ ఇండియా, ఖేలో ఇండియా వంటి అనేక పథకాలను ప్రారంభించారని ఆయన తెలిపారు.

ఇది 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' సంవత్సరం అని, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 నుంచి 2047 వరకు 25 సంవత్సరాలను 'అమృత్ కాల్'గా ప్రకటించారని శ్రీ అమిత్ షా అన్నారు.

ఈ 'అమృత్ కాల్'లో, స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, భారతదేశం ప్రపంచంలోని ప్రతి రంగంలో మొదటి స్థానంలో ఉంటుందని మనం ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పీఎం ముద్ర యోజన వంటి పథకాలకు అనుగుణంగా దేశంలోని యువత తమ మేధో సామర్థ్యాన్ని, శక్తిని, ఉత్సాహాన్ని పెంపొందించుకుంటే భారతదేశం ప్రపంచంలోనే ఉన్నత స్థానానికి చేరుకోకుండా ఎవరూ ఆపలేరని శ్రీ అమిత్ షా అన్నారు.

తెలంగాణలో బిజెపి సింగిల్‌గానే పోటీ?

హైదరాబాద్ మార్చ్ 23(ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ బీజేపీలో వణుకు మొదలైంది. వచ్చే ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలని చూస్తోంది. గతంలో చేసిన తప్పులను మరోసారి చేయొద్దని డిసైడ్ అయింది. ముఖ్యంగా పొత్తుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని అనుకుంటోంది. ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజన లేదని భావిస్తోంది. అందుకే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవడం లేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ సింగిల్ గానే పోటీ చేస్తోందని క్లారిటీ ఇచ్చారు. ఏపీలో బీజేపీ జనసేన మధ్య పొత్తు ఉంది. తెలంగాణలోనూ అదే జరుగుతుందా అన్న వార్తలపై బండి క్లారిటీ ఇవ్వడంతో బీజేపీలో ఆసక్తి చర్చ సాగుతోంది.తెలంగాణలో బీఆర్ఎస్ కు ప్రస్తుతం బీజేపీనేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. ప్రజలు కమలం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఇలా మాపై నమ్మకం ఉంచిన వారిని వమ్ము చేయమన్నట్లు మాట్లాడారు. అయితే గత కొంతకాలంగా బీజేపీ జనసేనల మధ్య పొత్తు ఉంటుందన్న వార్తలు వచ్చాయి. ఏపీలో ఉన్న లాగే తెలంగాణలో కూడా రెండు పార్టీలు కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తాయని అనుకున్నారు. దీంతో బీజేపీ నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి. మరోవైపు షర్మిల పార్టీ కూడా బీజేపీ తో పొత్తు పెట్టుకుంటుందని ప్రచారం జరిగింది. అటు బీఆర్ఎస్ నాయకులు సైతం ఆ పార్టీలన్నీ ఒక్కటే అన్నట్లుగా వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో బీజేపీ నాయకుల్లో అయోమయం నెలకొంది. కొందరు బీజేపీ ఎదుగుదలకు శాయశక్తులగా కృషి చేస్తున్నారు. మళ్లీ పొత్తు మాటెత్తితో తాము ఇన్నాళ్లు పడ్డ కష్టం అంతా వృథా అవుతుందని భావించారు. ఈ పరిస్థితిని ముందే గమనించిన బండి సంజయ్ పొత్తులపై వస్తున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీతో పొత్తుపెట్టుకోదని సింగిల్ గానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ ఎదుగుదల చూసి కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వీటిని ఎవరూ నమ్మొద్దని పార్టీ నాయకులకు సూచించారు.ప్రతీ ఎన్నికల్లో ప్రజల్లు ప్రత్యామ్నాయ పార్టీల వైపు చూస్తారని బండి సంజయ్ అన్నారు. 1999లో చంద్రబాబు 2004లో కాంగ్రెస్ 2014లో ప్రజలు ఇలా ప్రత్యామ్నా పార్టీల వైపు చూసి వాటిని గెలిపించుకున్నారన్నారు. ఇప్పుడు అదే విధంగా తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇప్పుడు ప్రజలు పడుతున్న కష్టాలకు చెక్ పెడుతామని ఆయన అన్నారు.

పోర్టర్ ప్రైజ్ -2023 అందుకున్న కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 3:ఆరోగ్య రంగంలో ముఖ్యంగా కోవిడ్ నిర్వహణలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించినందుకు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ఎఫ్ డబ్ల్యూ) పోర్టర్ ప్రైజ్ 2023 ను అందుకుంది. ఇన్స్టిట్యూట్ ఫర్ కాంపిటిటివ్‌నెస్(ఐఎఫ్‌సి), యుఎస్ ఆసియా టెక్నాలజీ మేనేజ్‌మెంట్ సెంటర్ (యుఎస్ఎటిఎంసి) ఫిబ్రవరి 23, 24, 2023 న నిర్వహించిన "ఇండియా డైలాగ్" వద్ద ఈ బహుమతిని ప్రకటించారు. వర్చ్యువల్ గా ఈ పురస్కారాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవీయ, శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ కు అందజేశారు. సమావేశం ఇతివృత్తం "ది ఇండియన్ ఎకానమి 2023: ఇన్నోవేషన్, పోటీతత్వం మరియు సామాజిక పురోగతి".

కోవిడ్–19 నిర్వహణలో భారత ప్రభుత్వం అనుసరించిన వ్యూహం, వివిధ వాటాదారుల విధానము, ప్రమేయం ప్రత్యేకించి పీపీ

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రారంభించిన మహమ్మారి నిధిపై అవగాహన సదస్సు

న్యూఢిల్లీ, మార్చి 3:కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీలోని నిర్మాణ్ భవన్‌లో ది పాండమిక్ ఫండ్ సహకారంతో ఒక సెమినార్‌ను నిర్వహించింది. అవగాహన సదస్సు మహమ్మారి నిధి ఇటీవల ప్రకటించిన మొదటి ప్రతిపాదనల పనితీరుపై దృష్టి సారించింది. ఇంకా మహమ్మారి నిధి అమలు సంస్థలుగా భారతీయ ఆరోగ్య సంస్థలు పోషించిగల పాత్రను అన్వేషించడానికి కూడా చర్చలు జరిగాయి. ఈ సదస్సుకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ అధ్యక్షత వహించారు. సెమినార్‌లో ది పాండమిక్ ఫండ్ సెక్రటేరియట్ ఎగ్జిక్యూటివ్ హెడ్ శ్రీమతి. ప్రియా బసు కూడా పాల్గొన్నారు.

శ్రీ రాజేష్ భూషణ్ ప్రపంచ ఆరోగ్య సహకారం మరియు ముఖ్యంగా పేద దేశాలకు లకు విజ్ఞానం మరియు వనరులను పంచుకోవడం ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

మహమ్మారి నిధిలో ఎంటిటీలను అమలు చేయడంలో వారి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకోవడానికి వ్యాధి నిఘా మరియు మహమ్మారి పీ పీ ఆర్ లో భారతీయ ఆరోగ్య సంస్థల నైపుణ్యాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఆగ్నేయాసియా ప్రాంతంలో వ్యాధి పర్యవేక్షణ మరియు ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం లో భారతదేశం ఇప్పటికే అందించిన మద్దతుపై కార్యదర్శి నొక్కిచెప్పారు. కోవిడ్-19 మహమ్మారి విపత్తు లో భారతదేశం యొక్క సమగ్ర నిర్వహణను ఉటంకిస్తూ, శ్రీ భూషణ్ వ్యాధి పర్యవేక్షణ మరియు పీ పీ ఆర్ లో భారతదేశం సామర్థ్యం ఉన్నత స్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన కోవిన్ ఆరోగ్య సేతు మరియు ఈసంజీవని పీ ఎం - అభిం వంటి కార్యక్రమాలను ఆయన హైలైట్ చేశారు. ప్రపంచ ఆరోగ్య విధానం సామర్థ్యం మరియు ప్రయోజనానికి సరిపోయేలా నిర్మించాలనే తపనలో ఇది ఒక ముఖ్యమైన చొరవగా పేర్కొంటూ, మహమ్మారి నిధి ని రూపొందించడానికి వివిధ లబ్దిదారులు చేసిన అవిశ్రాంతమైన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.

మహమ్మారి నిధి యొక్క ప్రతిపాదనల లో భారతదేశం యొక్క జీ 20 ఆరోగ్య ప్రాధాన్యతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ లవ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. ప్రత్యేకించి, అందరికీ సురక్షితమైన, ప్రభావవంతమైన, నాణ్యమైన మరియు సరసమైన వైద్య ప్రక్రియల లభ్యత మరియు లభ్యతను నిర్ధారించడం కోసం ప్రపంచ ఆరోగ్య ఆద్యంత సంరక్షణ సమన్వయ వేదిక ను రూపొందించవలసిన అవసరాన్ని ఆయన ను నొక్కి చెప్పారు. జీ 20 ప్రెసిడెన్సీ అధ్యక్షుడిగా, ఆరోగ్య సహకారంలో నిమగ్నమై ఉన్న వివిధ బహుళపక్ష వేదికల మధ్య చర్చలు మరియు ప్రయత్నాలలో ఐక్యతను సాధించడం మరియు సమగ్ర చర్య కోసం పని చేయడం భారతదేశం లక్ష్యంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు.

శ్రీమతి ప్రియా బసు మహమ్మారి నిధి ని పరిచయం చేసారు మరియు ఫండ్ యొక్క పని మరియు దాని ప్రాధాన్యతా అంశాలపై అవగాహనను అందించారు.

ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరియు వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరియు ప్రపంచ ఆరోగ్య సహకార ప్రయత్నాలను బలోపేతం చేయడానికి భారతదేశం యొక్క వినూత్న కార్యక్రమాలకు ఆమె అభినందనలు తెలిపారు. మహమ్మారి నిధి ఏర్పాటులో భారతదేశం యొక్క సహకారాన్ని మరియు పాత్రను ఉదహరిస్తూ, భవిష్యత్‌లో భారతీయ ఆరోగ్య సంస్థలతో కలిసి పని చేయడంలో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు మొదటి ఫండింగ్ కాల్ కోసం భారతదేశం నుండి ప్రతిపాదనలు అందుకోవడానికి ఎదురు చూస్తున్నామని శ్రీమతి.బసు తెలిపారు ఆమె ఉపన్యాసం లో మొదటి ప్రతిపాదన లకోసం ఆహ్వానం మరియు మహమ్మారి నిధి యొక్క అమలు చేసే సంస్థల అక్రిడిటేషన్ ఫ్రేమ్‌వర్క్ గురించి వివరించారు.

ఐ సీ ఎం ఆర్ మరియు ఎన్ సీ డీ సీ కి చెందిన అధికారులు వ్యాధుల నిఘా మరియు మహమ్మారి సంసిద్ధతలో భారతదేశం యొక్క పురోగతి ని ప్రదర్శించారు. మహమ్మారి నిధి అమలు చేసే సంభావ్య సంస్థలుగా విరాళం ఇవ్వగల సాధ్యమైన రంగాలపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. మాల్దీవులు మరియు తైమూర్-లెస్టేలో దేశాల్లో వ్యాధి నిఘా మరియు సామర్థ్యాలను పెంపొందించడానికివారు చేసిన పనిని వివరించడం ద్వారా సంస్థలు తమ ప్రపంచ ఆరోగ్య సహకార ప్రయత్నాలను కూడా ప్రదర్శించాయి.

సెమినార్ హాజరైన వారికి భారతదేశం యొక్క విశిష్టమైన సమగ్ర ఆరోగ్య సమాచార వేదిక (ఎఊఎఖ) డెమో ఇవ్వబడింది, ఇది వెబ్ ఆధారిత నిజ కాల ఎలక్ట్రానిక్ ఆరోగ్య సమాచార మరియు వ్యాధి వ్యాప్తి మరియు సంబంధిత వనరులను నిర్వహించడానికి నిఘా. హాజరైన వారికి అత్యాధునికమైన అత్యవసర వైద్య ఎమర్జెన్సీ సేవా కేంద్రం మరియు పబ్లిక్ హెల్త్ అబ్జర్వేటరీలో టూర్ కూడా ఇవ్వబడింది.

భారతీయ ఆరోగ్య సంస్థలు మరియు పాండమిక్ ఫండ్ మధ్య సహకారం కోసం సంభావ్య ప్రాంతాలు మరియు అవకాశాలపై ప్రోత్సాహకరమైన చర్చలు మరియు ఏకాభిప్రాయంతో సెమినార్ ముగిసింది.పాండమిక్ ఫండ్ ఇండోనేషియా జీ 20 ప్రెసిడెన్సీ సమయంలో ప్రారంభించబడింది ఇది దాత దేశాలు, సహ-పెట్టుబడిదారులు (నిధులను స్వీకరించడానికి అర్హత ఉన్న దేశాలు),ఫౌండేషన్‌లు, ఆర్థిక సహాయం చేసే పౌర సమాజ సంస్థల మధ్య సహకార భాగస్వామ్యం. పాండమిక్ నివారణ, సంసిద్ధత మరియు ప్రతిస్పందన సామర్థ్యాలు బలోపేతం చేయడానికి క్లిష్టమైన పెట్టుబడులు సమకూర్చే సంస్థ తక్కువ మరియు మధ్య-ఆదాయ (ఒఓఎఅ) దేశాలపై దృష్టి సారించే సంస్థ.డాక్టర్ అతుల్ గోయెల్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, శ్రీ రజత్ కె మిశ్రా, అదనపు కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఅఓఖీ) మరియు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఔఅఆఅ) సీనియర్ అధికారులు కూడా సెమినార్‌లో పాల్గొన్నారు.

విశాఖే పరిపాలనా రాజధాని...

-గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన

విశాఖపట్టణం మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సాగర నగరం విశాఖ కేంద్రంగా జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. విశాఖే పరిపాలనా రాజధాని అని, త్వరలో విశాఖ నుంచి పరిపాలన కొనసాగిస్తానని జగన్ మరోమారు వ్యాఖ్యానించారు. రాజధాని కేసు సుప్రీంకోర్టు విచారణ లో ఉండగానే మరోసారి ఏపీ రాజధానికి సంబంధించి సీఎం జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గమనార్హం.జగన్ పోకడను పరిశీలిస్తే.. ఆయనకు రాజ్యాంగ వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేదని అర్థమవుతోందని ప్రతిపక్ష టీడీపీ నేతలు విమర్శించారు. ఈ తరహా వ్యాఖ్యలు ఏపీ ముఖ్యమంత్రి జగన్ చేయడం ఇది రెండోసారి. "రానున్న రోజుల్లో రాష్ట్ర రాజధాని కానున్న విశాఖకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మరికొద్దినెలల్లో నేను కూడా విశాఖకు మకాం మార్చబోతున్నాను. ఈ ఏడాది మార్చి 3-4 తేదీల్లో విశాఖలో జరిగే ఇన్వెస్టర్ల సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాను. మీరు రావడమే కాకుండా మా రాష్ట్రంలో వ్యాపారం చేయడం ఎంత సులభమో విదేశాల్లో ఉన్న మీ సహచరులకు కూడా చెప్పి.. తీసుకురండి" అని ఢిల్లీలో జరిగిన ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో కూడా జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉండగా.. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల విషయంలో జగన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలిన 24 గంటల వ్యవధిలోనే ఏపీ సీఎం జగన్ రాజధానిపై ప్రకటన చేయడం విమర్శలకు తావిచ్చింది. రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై త్వరగా విచారణ పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదుల అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది.గతంలో చెప్పినట్లుగాఈ నెల 28వ తేదీనే విచారిస్తామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు చాలా పెద్దదని.. రాజ్యాంగపరమైన అంశాలు చాలా ఇమిడి ఉన్నాయని జస్టిస్ జోసెఫ్ తెలిపారు. దీనిపై విచారణ చేపడితే.. ఒక సార్థకత అంటూ ఉండాలని వ్యాఖ్యానించారు. 28న విచారణంటే ఆలస్యమవుతుందని రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి మళ్లీ పేర్కొన్నారు. అయితే 28వ తేదీనే విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేయడంతో.. అందుకు ఆ ఒక్క రోజే సరిపోదని, 29, 30 తేదీల్లో (బుధ, గురువారాలు) కూడా విచారణ జరపాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు కోరారు.నోటీసులు ఇచ్చిన కేసుల్లో బుధ, గురువారాల్లో విచారణ జరుపరాదని ప్రధాన న్యాయమూర్తి సర్క్యులర్ ఇచ్చారని ధర్మాసనం గుర్తు చేసింది, దీనిపై ప్రధాన న్యాయమూర్తి ముందు ప్రత్యేకంగా ప్రస్తావించడానికి అనుమతివ్వాలని న్యాయవాదులు కోరారు. ఇందుకు తన అనుమతి అవసరం లేదని జస్టిస్ జోసెఫ్ స్పష్టం చేశారు. 'మీ ఇష్టం.. మీరు సీజేఐ ముందు ప్రస్తావించాలనుకుంటే ప్రస్తావించవచ్చు. అయితే నేను జూన్‌లో రిటైరవుతున్నాను. ఆ విషయం కూడా ప్రధాన న్యాయమూర్తికి చెప్పండి. రిటైరయ్యేలోపు ఈ కేసు విచారణ పూర్తి కావాలని కోరుకుంటున్నాను' అని జస్టిస్ జోసెఫ్ వ్యాఖ్యానించారు. దీంతో బుధ, గురువారాల్లో (29, 30ల్లో) కూడా అమరావతి కేసుపై విచారణ జరిపేందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ న్యాయవాదులు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌ను కోరే అవకాశాలున్నాయి.

జమ్ముకశ్మీర్‌లోని రణ్‌బీర్‌బాగ్‌లో వీర్య శీతలీకరణ

న్యూఢిల్లీ, మార్చి 3:.రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద ఈ వీర్య శీతలీకరణ కేంద్రానికి మొత్తం రూ.2163.57 లక్షలు మంజూరు

-అధిక-నాణ్యత , వ్యాధి రహిత జెర్మ్ ప్లాస్మ్ ఉత్పత్తిలో కాశ్మీర్ ప్రాంతం స్వయం సమృద్ధి సాధించడానికి దోహదపడనున్న సెమెన్ స్టేషన్

-ఈ ప్రాజెక్ట్ , దాని విజయవంతమైన అమలు/నిర్వహణ ఫ్రోజెన్ సెమెన్ ప్రాజెక్ట్-రణబీర్ బాగ్ లో ప్రస్తుత మౌలిక సదుపాయాలను పెంచుతుందని , కొత్త మౌలిక సదుపాయాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు.

-ఎంఎస్ పి మార్గదర్శకాలకు అనుగుణంగా రణబీర్ బాగ్ ఫ్రోజెన్ సెమెన్ బుల్ స్టేషన్ ను ఏటా 10 లక్షలకు పైగా ఎఫ్ఎస్ఎస్ ల ఉత్పత్తిని సాధించేలా ఈ ప్రాజెక్ట్ బలోపేతం చేస్తుంది,

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా జమ్ముకశ్మీర్ లోని రణ్ బీర్ బాగ్ లో వీర్య శీతలీకరణ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద ఈ సెమెన్ స్టేషన్ కు మొత్తం రూ.2163.57 లక్షలు మంజూరయ్యాయి. కృత్రిమ గర్భధారణ కోసం ఉపయోగించే అధిక నాణ్యత , వ్యాధి రహిత జెర్మ్ ప్లాస్మ్ ఉత్పత్తిలో కాశ్మీర్ ప్రావిన్స్ స్వయం సమృద్ధి సాధించడానికి ఇది దోహద పడుతుంది.

పురుషోత్తం రూపాల తన ప్రసంగంలో- అన్ని పథకాలను 100% సద్వినియోగం చేసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక ,పాడి పరిశ్రమ శాఖలన్నింటికి సూచించారు. పథకాల వినియోగాన్ని మంత్రిత్వ శాఖ సమన్వయం చేసి పర్యవేక్షిస్తుందన్నారు.

ఫ్రోజెన్ సెమెన్ ప్రాజెక్ట్ రణ్ బీర్ బాగ్ ను ఇండో-డానిష్ ప్రాజెక్టు కింద 1980లో ఏర్పాటు చేశారు. ఘనీభీకృత వీర్యం ప్రాసెసింగ్ కోసం పరికరాలను డానిష్ ప్రభుత్వం - జిఓఐ మధ్య సహాయ కార్యక్రమం అయిన డానిడా కింద పొందారు.

క్రయో- ప్రిజర్వుడ్ వీర్యాన్ని ప్రాసెస్ చేయడానికి 1982లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఫ్రోజెన్ సెమెన్ ప్రాజెక్టు రణబీర్ బాగ్ (లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ బోర్డ్-కాశ్మీర్) ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని కాశ్మీర్ ప్రావిన్స్ లో పశువుల కృత్రిమ గర్భధారణ కోసం ఉపయోగించే ఫ్రోజెన్ వీర్యం మోతాదుల ఉత్పత్తిలో నిమగ్నమై ఉంది.ఈ స్టేషను సుమారు 300 కెనాల్ ల్యాండ్ ఎస్టేట్ లో విస్తరించి ఉంది, దీనిలో అంతర్గత పశుగ్రాసం ఉత్పత్తి ఉంది. యుటిలోని గందేర్బల్ జిల్లాలో హర్ముఖ్ పర్వత శ్రేణి దిగువన ఉన్న ఈ స్టేషన్ సహజ జీవ భద్రతను కలిగి ఉంది.2025-26 నాటికి 10.95 లక్షల ఘనీ కృత వీర్యం మోతాదులను ఉత్పత్తి చేయడానికి, ఐఎస్ఓ/జిఎంపి సర్టిఫికేషన్ ను నిర్వహించడానికి,

జిఎల్ పి సర్టిఫికేషన్ పొందడానికి, సిఎంయు ద్వారా గ్రేడ్ ఎ పొందడానికి ఆర్ జి ఎం పథకం కింద ఫ్రోజెన్ సెమెన్ ప్రాజెక్ట్ రణ్ బీర్ బాగ్ మంజూరు అయింది. హై జెనెటిక్ మెరిట్ బ్రీడింగ్ బుల్స్ కొనుగోలు, కనీస ప్రమాణాల ప్రోటోకాల్ (ఎంఎస్ పి)/ బయో సెక్యూరిటీ అండ్ బయో సేఫ్టీ మాన్యువల్ మార్గదర్శకాల ప్రకారం కొత్త ప్రాసెసింగ్, క్వాలిటీ కంట్రోల్ ల్యాబొరేటరీ నిర్మాణం, కొత్త యంత్రాలు/పరికరాల కొనుగోలు, శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడం తప్పనిసరి.ఇది ఈ క్రింది దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించబడింది:

ఈ ప్రాజెక్ట్ , దాని విజయవంతమైన అమలు/నిర్వహణ ప్రస్తుత మౌలిక సదుపాయాలను పెంచుతుందని ,ఫ్రోజెన్ సెమెన్ ప్రాజెక్ట్-రణబీర్ బాగ్ లో కొత్త మౌలిక సదుపాయాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ఉపయోగించే అధిక నాణ్యత , వ్యాధి రహిత జెర్మ్‌ప్లాజం ఉత్పత్తిలో కాశ్మీర్ ప్రావిన్స్ స్వయం సమృద్ధి సాధిస్తుంది. జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో పాడి పశువుల ఉత్పాదకతను పెంచే దిశగా కృత్రిమ మేధ కవరేజీని పెంచడం గొప్ప ముందడుగు. ఎంఎస్ పి మార్గదర్శకాలకు అనుగుణంగా రణ్ బీర్ బాగ్ లోని ఫ్రోజెన్ సెమెన్ బుల్ స్టేషన్ ను ఏటా పది లక్షల ఎఫ్ ఎస్ ఎస్ ను ఉత్పత్తి చేసేలా ఈ ప్రాజెక్టు బలోపేతం చేస్తుంది.

చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే సబ్సిడీ ధరలు భరించాలి

-చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్

హైదరాబాద్ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఆ సబ్సిడీ ధరలు భరించాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్ డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఆందోళనలు సిగ్గుచేటు అంటూ విమర్శలు గుప్పించారు.కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని విమర్శించారు.ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి దొంగే దొంగ దొంగా అని అరుస్తున్నట్టు ఉందని, ప్రభుత్వ ధర్నాలతో పొలిటికల్ మైలేజ్ రాదని అన్నారు.చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్ ఎద్దేవా చేశారు. కేంద్రం విధించిన భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలే తప్ప ఆందోళనలు చేయడం విడ్డూరమని వెంకటేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సిలిండర్లను పెట్టుకొని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తీరుకు అద్దం పడుతుందని అన్నారు. అప్పట్లో కేంద్రం సిలిండర్ ధర పెంచితే వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ పెను భారాన్ని మోసి ప్రజలకు సిలిండర్ ధర తగ్గించి ఇచ్చిన సంఘటన ఒకసారి అదికార పార్టి నాయకులు గుర్తు చేసుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం లోపల ఒక్కటే.. బయట వేరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రజలకు భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మసలుకోవాలే తప్ప ఇలా బహిరంగంగా ఆందోళనలు చేపట్టి ఏం ఉద్ధరించారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న తీరును రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎండగడతారని అన్నారు. అధికార పార్టీ పొలిటికల్ మైలేజీ కోసం డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు సిలిండర్ ధర తగ్గించాలని.. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఆ సబ్సిడీ ధరలు భరించాలని వెంకటేష్ డిమాండ్ చేశారు..

సాంకేతిక ఆధారిత కార్యక్రమం స్మార్ట్-పిడిఎస్ అన్ని రాష్ట్రాలు/యూటీలలో అమలు చేయాలి: శ్రీ గోయల్

న్యూఢిల్లీ, మార్చి 3:స్మార్ట్-పిడిఎస్ అనేది సాంకేతికతతో నడిచే వ్యవస్థ. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అవసరం కాబట్టి అన్ని రాష్ట్రాలు/యూటీలు త్వరగా స్మార్ట్-పిడిఎస్‌ని అమలు చేయడానికి తీవ్రంగా కృషి చేయాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజాపంపిణీశాఖ, టెక్స్‌టైల్స్ మరియు వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్ని రాష్ట్రాలు/యూటీల ఆహారశాఖ మంత్రుల సమావేశంలో అన్నారు.

ప్రస్తుతం ఉన్న ప్రక్రియల్లో మానవ జోక్యాన్ని తగ్గించి ఆటోమేషన్‌ను ప్రోత్సహించాలని కోరుతూ పారదర్శకమైన మరియు జవాబుదారీ వ్యవస్థపై కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఉచిత ఆహార ధాన్యాల సరఫరా గొలుసు కోసం పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమాండ్ కంట్రోల్‌ను శ్రీ గోయల్ ప్రశంసించారు. ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. స్టోరేజ్ విషయంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తమ గోడౌన్‌లను 5 స్టార్ రేటెడ్ గోడౌన్‌గా అప్‌గ్రేడ్ చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ గోడౌన్‌లను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పెండింగ్ క్లెయిమ్‌ల పరిష్కారానికి సంబంధించి, ప్రాధాన్యత ప్రాతిపదికన జరుగుతోందని, వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ సమావేశానికి హాజరయ్యేందుకు సమయాన్ని వెచ్చించినందుకు గౌరవనీయులైన రాష్ట్రాల ఆహారశాఖ మంత్రులు, రాష్ట్రాలు/యుటిల అధికారులు మరియు ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ (డిఎఫ్‌పిడి) అధికారులకు కూడా కేంద్ర మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సదస్సుకు హాజరైన వారంతా పేదలకు సేవలందిస్తున్నారని, అందువల్ల పేదలకు సకాలంలో ఆహారధాన్యాలు అందేలా నిజాయితీగా మన పని చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల సహాయ మంత్రి శ్రీ.అశ్విని కుమార్ చౌబే తన ప్రసంగంలో భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాలను కవర్ చేశారు.

ముఖ్యంగా, రాష్ట్రాలు ఉ కేంద్రపాలిత ప్రాంతాలతో సమన్వయంతో కొవిడ్-19 మహమ్మారి సమయంలో ఏప్రిల్ 2020 నుండి డిసెంబర్ 2022 వరకు అమలు చేయబడిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెఏవై) మరియు వలస జనాభాకు మద్దతుగా అమలు చేయబడిన వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ ప్లాన్‌ను ఆయన హైలైట్ చేశారు. దేశంలో పోషకాహార భద్రతను మరింత పటిష్టం చేసేందుకు పిడిఎస్‌లో మినుములను ప్రోత్సహించడానికి గల ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు.

డిఎఫ్‌పిడి సెక్రటరీ శ్రీ సంజీవ్ చోప్రా రాష్ట్రాలు/యూటీల ఆహార మంత్రులు, అధికారులు మరియు డిఎఫ్‌పిడి అధికారులను స్వాగతించారు మరియు సదస్సుకు సంబంధించిన ఎజెండా అంశాలను వివరించారు. ఓఎంఎస్ఎస్ ద్వారా గోధుమల ధరలను తగ్గించడం, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ ఆప్టిమైజేషన్, మిల్లెట్ల ప్రచారం (శ్రీ అన్న), వరి బలపరిచే టటువంటి స్కేలింగ్‌ను పెంచడం వంటి వాటి ద్వారా భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన హైలైట్ చేశారు. ఆహారం మరియు ప్రజా పంపిణీ పరంగా కేంద్రం మరియు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు రెండింటికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి ఈ సదస్సు దారి తీస్తుందని పేర్కొంటూ ఆయన ముగించారు.

ఈ సమావేశం ఆహారం మరియు ప్రజా పంపిణీ రంగంలో పురోగమనం మరియు అభివృద్ధికి చెందిన నూతన భావాన్ని తీసుకురావడానికి మార్గం సుగమం చేస్తుంది. ఈ సదస్సు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు వారి కారణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఒక వేదికను అందించింది మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆచరణీయమైన పరిష్కారాలను అందించడంలో ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఇది రాష్ట్రాలు/యుటిల విజయాలను కూడా హైలైట్ చేసింది. తద్వారా ప్రగతిశీల మరియు వినూత్న మార్గాన్ని సుగమం చేయడానికి ఇతరులను ప్రేరేపించింది.

ఈ సమావేశంలో పిఎంజికెఏవై లబ్దిదారులలో మినుముల సేకరణ మరియు దాని వినియోగానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. పౌష్టికాహారాన్ని జోడించడంలో మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడంలో సహాయపడే కర్ణాటకలో ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం మరియు పిడిఎస్ వంటి పథకాలలో మినుములను ఉపయోగించడం యొక్క ఉత్తమ అభ్యాసం నుండి అన్ని రాష్ట్రాలు నేర్చుకోవాలని కోరారు. బలవర్ధకమైన బియ్యం వల్ల కలిగే ప్రయోజనాలపై తగిన అవగాహన కల్పించడం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రక్తహీనత మరియు పోషకాహార లోపాలపై పోరాటం చేయడంపై కూడా సదస్సు చర్చించింది. బియ్యం వినియోగిస్తున్న 269 జిల్లాలను కవర్ చేయడం ద్వారా 31 మార్చి, 2023 లక్ష్యం కంటే ముందే బియ్యాన్ని బలపరిచే దశ ఎఎ పూర్తయిందని గమనించవచ్చు.ఐసిడిఎస్, పిఎం పోషణ్ మరియు ఇతర సంక్షేమ పథకాలతో పాటు 31 మార్చి, 2024 నాటికి దేశంలోని గోధుమలను వినియోగించే జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో బలవర్ధకమైన బియ్యం పంపిణీ చేయాలనే లక్ష్యంతో వరి బలపరిచే కార్యక్రమం మూడో దశ ఏప్రిల్ 01, 2023 నుండి ప్రారంభమవుతుంది. అయితే, సెప్టెంబర్ 2023 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని డిపార్ట్‌మెంట్ లక్ష్యంగా పెట్టుకుంది.

మరిన్ని మినుములు మరియు తృణ ధాన్యాలను సేకరించేందుకు రాష్ట్రాలు ప్రోత్సహించబడ్డాయి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం ఉత్పత్తి చేసే జిల్లాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. కోస్రెగ్రెయిన్స్ వినియోగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. కెఎంఎస్ 2022-23 (ఖరీఫ్ ఉ రబీ) సమయంలో తృణధాన్యాలు/మిల్లెట్లు (శ్రీ అన్న) 7.50 ఎల్ఎంటి అంచనా వేశారు. వాస్తవానికి కెఎంఎస్ 2021-22లో 6.30 ఎల్ఎంటి సేకరణలు జరిగాయి. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం కెఎంఎస్ 2022-23లో 6ఒఓ మిల్లెట్‌లను (5 ఎల్ఎంటి రాగి మరియు 1ఎల్ఎంటి జోవర్) కొనుగోలు చేస్తుంది.

దేశవ్యాప్తంగా సమర్థవంతమైన ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థను నిర్ధారించే క్రమంలో యూపీలో ఆహార ధాన్యాల సేకరణపైఉత్తమ అభ్యాసం, పంజాబ్ ద్వారా రూట్ ఆప్టిమైజేషన్ మరియు ఎఫ్‌సిఐ ద్వారా ఆటో గ్రెయిన్ ఎనలైజర్ కూడా ముఖ్య ముఖ్యాంశాలు. మరిన్

దేశంలో తేయాకు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

న్యూఢిల్లీ, మార్చి 3:దేశంలో తేయాకు దిగుబడి పెంచడానికి , భారతీయ టీ కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా చూసేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తేయాకు రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోంది.

ప్రపంచంలో తేయాకు ఉత్పత్తిలో భారతదేశం 2వ స్థానంలో ఉంది. బ్లాక్ టీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచ స్థానంలో అగ్ర స్థానంలో ఉంది. 1350 ఎం కేజీ ల తేయాకు ఉత్పత్తి అవుతోంది. దేశంలో అవసరాలు, ఎగుమతులకు సరిపోయే తేయాకు ఉత్పత్తి చేస్తున్న భారతదేశం తేయాకు రంగంలో స్వయం సమృద్ధి సాధించింది.

బ్లాక్ టీ వినియోగంలో భారతదేశం ప్రపంచంలో 2వ స్థానంలో ఉంది. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న బ్లాక్ టీలో 18% బ్లాక్ టీ భారతదేశంలో వినియోగిస్తున్నారు. టీ ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలో 4వ స్థానంలో ఉంది. భారతదేశం నుంచి వివిధ రకాల టీ విదేశాలకు ఎగుమతి అవుతోంది. అనేక దేశాల ప్రజలు భారతీయ టీ రుచిని ఆస్వాదిస్తున్నారు.

భారతీయ తేయాకు పరిశ్రమలో దాదాపు 1.16 మిలియన్ల మంది కార్మికులు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. దాదాపు సమాన సంఖ్యలో ప్రజలు పరోక్షంగా తేయాకు రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారు. .

దేశంలో ఉత్పత్తి అవుతున్న తేయాకులో దాదాపు 52% తేయాకును చిన్న తేయాకు సాగు దారులు ఉత్పత్తి చేస్తున్నారు. తేయాకు ఉత్పత్తి రంగంలో దాదాపు 2.30 లక్షల మంది చిన్న తేయాకు సాగుదారులు ఉన్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో గట్టి పోటీ పోటీ ఎదుర్కొంటున్న భారత టీ ఎగుమతులు తనకంటూ ఒక సముచిత స్థానాన్ని సాధించాయి. 2022-23 లో వివిధ భౌగోళిక-రాజకీయ, భౌగోళిక-ఆర్థిక, రవాణా రూపంలో సవాళ్లు ఎదురైనప్పటికీ వి883 మిలియన్ల విలువ చేసే భారత టీ ఎగుమతులు జరిగాయి. 95% మించి లక్ష్యాల మేరకు ఎగుమతులు జరిగే అవకాశం ఉందని అంచనా. ఎగుమతి చేయాల్సిన సరకు సరఫరాలో జరుగుతున్న జాప్యం, కంటైనర్ల లభ్యత మొదలైన సమస్యలు పరిష్కారం అయ్యాయి.

భారతదేశం దేశం నుంచి ఎగుమతి అవుతున్న టీ రకాల్లో డార్జిలింగ్ టీ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. డార్జిలింగ్ టీ జిఐ గుర్తింపు పొందింది. నమోదు చేయబడింది. డార్జిలింగ్ జిల్లా కొండ ప్రాంతంలో 87 తేయాకు తోటల్లో డార్జిలింగ్ టీ సాగు అవుతోంది. 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల 70% కంటే ఎక్కువ పొదలను తేయాకు తోటలు కలిగి ఉంటాయి. తోటల వయస్సు ప్రభావం ఉత్పత్తిపై ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం డార్జిలింగ్ టీ ఉత్పత్తి 6-7 ఎం కేజీల మధ్య ఉంది. తక్కువ ధరకు నేపాల్ టీ లభించడం వల్ల ఎదురవుతున్న సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడానికి టీ బోర్డు ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేసింది. డార్జిలింగ్ టీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన కమిటీ లో డార్జిలింగ్ టీ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. సమస్యల పరిష్కారానికి అమలు చేయాల్సిన చర్యలను పరిశీలిస్తోంది. చౌకగా దిగుమతి చేసుకున్న టీ నాణ్యత తనిఖీల కోసం టీ బోర్డు , మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు తీసుకుంటోంది.

"టీ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ స్కీమ్, 2021-26"లో సవరణలు చేయాలని టీ బోర్డు సూచించింది. టీ పరిశ్రమ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని టీ బోర్డు సవరణలు ప్రతిపాదించింది. లబ్ధిదారుల ఎంపిక,గుర్తింపు, పంపిణీలో పారదర్శకత కోసం "సర్వీస్ ప్లస్ పోర్టల్" కింద ఆన్‌లైన్ విధానం అమలు జరుగుతున్నది.

సూక్ష్మ ఎరువుల ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మార్చి 3:కేంద్ర వ్యవసాయ విభాగం, కేంద్ర ఎరువుల విభాగం కార్యదర్శుల అధ్యక్షతన ఎఅంఖీ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో 01 మార్చి 2023న సమావేశం జరిగింది. భూ సారాన్ని మెరుగు పరచడానికి, ఉత్పాదకతను పెంపొందించేలా సమగ్ర పోషక నిర్వహణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ఆ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మట్టి ఆరోగ్య కార్డు సిఫార్సు ఆధారంగా రసాయన, సేంద్రియ, జీవ ఎరువులు, ఇతర వినూత్న ఎరువులను తగిన పాళ్లలో కలిపి వినియోగించేలా ప్రోత్సహించాలని ఈ సమావేశంలో కేంద్ర అధికారులు రాష్ట్రాలకు సూచించారు. కొన్ని సంవత్సరాల క్రితం సూక్ష్మ ఎరువులు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి, ఎఅంఖీ నిర్వహించిన ప్రయోగాల్లో ప్రోత్సాహకర ఫలితాలు ఇచ్చాయి. సూక్ష్మ ఎరువులు, ఇతర వినూత్న ఎరువులైన సల్ఫర్ పూతతో కూడిన యూరియా, ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ (టీఎస్‌పీ), మొలాసిస్ నుంచి తీసిన పొటాష్ (పీడీఎం), జీవ ఎరువులు మొదలైన వాటి వినియోగాన్ని ప్రోత్సహించాలని కేంద్ర శాఖల కార్యదర్శులు సూచించారు. సూక్ష్మ ఎరువుల పరిమాణ ఆధారిత లక్షణాల కారణంగా మొక్కలకు నమ్మకమైన పోషకాలుగా మారాయని ఐసీఏఆర్ ఏడీజీ స్పష్టం చేశారు. సూక్ష్మ ఎరువుల వినియోగానికి సంబంధించి వివిధ పంటల్లో వివిధ మోతాదులతో, వివిధ భౌగోళిక ప్రదేశాల్లో జీవ సామర్థ్య ప్రయోగాలను ఐసీఏఆర్ నిర్వహించింది. ఈ తరహా ఎరువుల వినియోగానికి మారే విధంగా, సూక్ష్మ యూరియా వినియోగానికి సంబంధించి రైతులకు సహాయపడే విధానాలను సిద్ధం చేసే ప్రక్రియలో ఐసీఏఆర్ నిమగ్నమై ఉంది. సూక్ష్మ ఎరువుల వాడకం వల్ల పంట దిగుబడి, నాణ్యత విషయంలో రైతులు మంచి ఫలితాలు పొందారని, సూక్ష్మ యూరియా వినియోగం ఉ సమగ్ర పోషకాల నిర్వహణ కోసం కృషి చేస్తున్నామని కొన్ని రాష్ట్రాలు తెలిపాయి.

ఎదుగుదలకూ, సామర్థ్యానికీ మధ్య సరైన సమతుల్యతకు కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత జి-20 ది

న్యూఢిల్లీ, మార్చి 3:ఈరోజు జరిగిన జి-20 విదేశాంగమంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో సందేశమిచ్చారు. జి-20 అధ్యక్ష బాధ్యతలు నెరపుతున్న భారతదేశం 'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' భావను ఎంచుకోవటానికి కారణాన్ని ప్రస్తావించారు. లక్ష్య నిర్దేశంలోనూ, కార్యాచరణలోనూ ఐక్యమత్యపు అవసరాన్ని ఈ భావన నొక్కి చెబుతుందన్నారు. ఉమ్మడి లక్ష్య సాధనకోసం అందరూ దగ్గరవటమనే స్ఫూర్తిని ఈరోజు సమావేశం ప్రతిబింబిస్తున్నదన్నారు.

నేటి ప్రపంచంలో బహుళ పక్ష వాదం సంక్షోభంలో పడినమాట నిజమని అందరూ ఒప్పుకోవాల్సిందేనన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత రెం వచ్చిన ప్రపంచ పాలన అనే నిర్మితి రెండు విధులు నిర్వర్తించాల్సి ఉందని, పోటీ ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించటం ద్వారా భవిష్యత్ యుద్ధాల నివారణ వాటిలో మొదటిదని, ఉమ్మడి ప్రయోజనాల మధ్య అంతర్జాతీయ సహకారం సాధించటం రెండోదని అన్నారు.

గత కొద్ది సంవత్సరాల్లో ఎదురైన అనుభవాలు - ఆర్థిక సంక్షోభం, వాతావరణ మార్పు, కరోనా సంక్షోభం, తీవ్రవాదం, యుద్ధాలు చూస్తుంటే ప్రపంచ పాలన తన రెండు విధులలోనూ విఫలమైందని రుజువైందని ప్రధాని అన్నారు. ఈ విషాదకర వైఫల్యం ఫలితాలను ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలే ఎదుర్కుంటున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అనేక సంవత్సరాల పురోగతి అనంతరం ఈరోజు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో వెనకడుగు వేసే ప్రమాదంలో ఉన్నామని గుర్తు చేశారు. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలు తట్టుకోలేనంత రుణం ఊబిలో ఉండి తమ ప్రజలకు ఆహార, ఇంధన భద్రత కల్పించటానికి కష్టపడుతున్నాయన్నారు. ఇవే దేశాలు ఒకప్పుడు ధనిక దేశాల వలన ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ బాధిత దేశాలేనని చెబుతూ, అందుకే జి-20 అధ్యక్ష బాధ్యతల్లో భారతదేశం ఈ సమస్య బారిన పడిన దేశాల గొంతుకగా నిలవబోతోందని స్పష్టం చేశారు. తీవ్రంగా ప్రభావితమైన వారి మాట వినకుండా ఏ బృందమూ అంతర్జాతీయ నాయకత్వం చేపట్టటానికి తగదని కూడా ప్రధాని విస్పష్టంగా తేల్చి చెప్పారు.

ప్రపంచం వేరు వేరుగా విభజితమైన సమయంలో ఈ సమావేశం జరుగుతోందని, విదేశాంగ మంత్రుల చర్చల మీద ఈనాటి భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం ఉండి తీరుతుందని ప్రధాని గుర్తుచేశారు. "ఈ ఉద్రిక్తతల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో మన అభిప్రాయాలు, దృక్పథాలు మనకుంటాయి" అన్నారు. అదే సమయంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ముందుకు నడుపుతున్న దేశాలుగా మనకు ఇక్కడ లేనివారి పట్ల కూడా బాధ్యత ఉందని గుర్తు చేశారు. "ఎదుగుదల, అభివృద్ధి, ఆర్థికంగా కోలుకోవటం, విపత్తులనుంచి కోలుకోవటం, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ నేరాలు,

అవినీతి, తీవ్రవాదం, ఆహార, ఇంధన భద్రతలు లాంటి కీలక సమస్యలు, సవాళ్ళ మీద జి-20 తీసుకునే నిర్ణయాలకోసం ప్రపంచం ఎదురుచూస్తోంది'' అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలన్నిటిలోనూ ఏకాభిప్రాయం సాధించి స్పష్టమైన ఫలితాలు సాధించే సామర్థ్యం జి-20 కి ఉందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. .మనం ఉమ్మడిగా పరిష్కరించగల సమస్యలకు సాధించలేని అంశాలు అడ్డు పడకుండా చూసుకోవాలని ఈ సందర్భం గా హితవు చెప్పారు. గాంధీ, బుద్ధుడు జన్మించిన నేలమీద మీరు సమావేశమవుతున్నందున భారత నాగరకత అందించిన విలువలనుంచి పొందిన స్ఫూర్తిని అందరూ అందుకోవాలని, విభజించే శక్తులమీద కాకుండా కలిపి ఉంచే వాటి మీద దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

వేలాది మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన ప్రకృతి వైపరీత్యాలను, ఘోరమైన కోవిడ్ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, వీటివలన అంతర్జాతీయ సరఫరా గొలుసుకట్టు విచ్ఛిన్నమైందని అన్నారు. సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థలు సైతం అకస్మాత్తుగా రుణాల సుడిగుండంలో చిక్కుకొని ఆర్థిక సంక్షోభంలో పడటాన్ని ప్రధాని గుర్తు చేశారు. అందుకే మన సమాజాలు, మన ఆర్థిక వ్యవస్థలు, మన ఆరోగ్య వ్యవస్థలు, మన మౌలిక సదుపాయాలు మళ్ళీ వేగంగా కోలుకోవాలని ఈ అనుభవాలు మనకు స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. ఒకవైపు ఎదుగుదలకూ, సామర్థ్యానికీ మధ్యన సరైన సమతుల్యత సాధిస్తూ ఇంకోవైపు కోలుకోవటం మీద దృష్టిసారిస్తూ జి-20 ఒక కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ప్రధాని సూచించారు. కలసికట్టుగా పనిచేయటం ద్వారా మనం ఈ సమతుల్యత సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని తన ప్రసంగం ముగిస్తూ, ఉమ్మడి విజ్ఞత, సామర్థ్యం మీద తనకు పూర్తి విశ్వాసముందని, నేటి సమావేశం ప్రతిష్టాత్మకం, సమ్మిళితం, కార్యాచరణతో కూడినది, విభేదాలకు అతీతమైనదని నమ్ముతున్నట్టు ప్రకటించారు.

మెగా పూసా కృషి విజ్ఞాన మేళాను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తోమర్

న్యూఢిల్లీ, మార్చి 3:భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఎంఖీఏ) నిర్వహించిన మూడు రోజుల పూసా కృషి విజ్ఞాన మేళాను కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. వేలాది మంది రైతులతో పాటు శాస్త్రవేత్తలు, స్టార్టప్ పారిశ్రామికవేత్తలు వేళాలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ తోమర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం సంధర్భంగా శ్రీ అన్నను ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, దీనితో దేశంలో 86 శాతం మంది రైతులు చిన్న రైతులకు సాధికారత సాధించడమే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. తాను ప్రధానమంత్రిగా అనునిత్యం బిజీ గా ఉన్నా , గ్రామాల్లో నివసిస్తున్న చిన్న రైతుల సంక్షేమం గురించి శ్రీ మోదీ శ్రద్ధ వహిస్తున్నారు. ఈ చిన్న సన్నకారు రైతులు తృణధాన్యాలను పండిస్తారు. వారు అభివృద్ధి చెందడానికి, ప్రధాన మంత్రి తృణధాన్యాలకు "శ్రీ అన్న" అని పేరు పెట్టడం ద్వారా వారికి ఉన్నత గౌరవ స్థాయి ని కల్పించి అనేక కార్యక్రమాలకు కూడా ప్రణాళిక రూపకల్పన చేశారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి శ్రీ తోమర్ మాట్లాడుతూ చిన్న రైతుల సర్వతోముఖ ప్రయోజనాల కోసం ప్రధాన మంత్రి శ్రీ మోదీ చేస్తున్న కృషి ఫలితమే అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరమని, ఆయన స్వయంగా భారత ప్రభుత్వం తరపున ఐక్యరాజ్యసమితికి 2023ని అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ప్రకటించండి అనే ప్రతిపాదన పంపారని గుర్తు చేశారు. మార్చి 18, 2023న ఢిల్లీలో జరిగే ఒక గొప్ప కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ మోదీ అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు, ఇందులో అనేక దేశాల శాస్త్రవేత్తలు, ఇతర ప్రతినిధులు మరియు మంత్రులు పాల్గొంటారు. పూసా కృషి విజ్ఞాన మేళా - 'శ్రీ అన్న' ఇతివృత్తాన్ని కొనియాడుతూ, ఈ మేళా ద్వారా కూడా రైతులకు చాలా ప్రయోజనాలు లభిస్తాయని శ్రీ తోమర్ అన్నారు. ఈసారి జి-20కి ప్రధాన మంత్రి శ్రీ మోదీ నాయకత్వంలో భారతదేశం అధ్యక్షత వహిస్తుందని, "ఒకే భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" అని దాని థీమ్ గా ఆయన ఉంచారని శ్రీ తోమర్ చెప్పారు. ప్రధాన మంత్రి దూరదృష్టి వల్ల భారతదేశం ప్రపంచానికి నాయకత్వం అందించే దిశగా పయనిస్తోంది. భారతదేశం వ్యవసాయాధారితమని, రైతు ఎంత అభివృద్ధి చెందుతాడో, దేశం అంత సుభిక్షంగా ఉంటుందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే రైతులకు సాధికారత కల్పించాలి.

రైతుల కృషి, శాస్త్రవేత్తల సమర్థత, ప్రభుత్వ రైతు అనుకూల విధానాల వల్ల మన వ్యవసాయం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని శ్రీ తోమర్ అన్నారు. దేశంలో ఆహార ధాన్యాలు మరియు తోటల పెంపకం మరియు అనుబంధ రంగాలలో సమృద్ధిగా ఉత్పత్తి ఉంది మరియు భారతదేశం ప్రతి రంగంలో అగ్రస్థానంలో ఎదుగుతోంది. మన దేశ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు భవిష్యత్తులో అందరూ కలిసికట్టుగా కృషి చేస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కొని పరిష్కరించడం ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత. వ్యవసాయ రంగం పురోగతికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఎఅంఖీ), దాని సంస్థలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాల (ఐఎఐ) శాస్త్రవేత్తల సహకారాన్ని అభినందిస్తూ, రైతులు తమ పరిశోధనలను వ్యవసాయంలో స్వీకరించారని, దాని వల్ల వ్యవసాయంలో నాణ్యత పెరిగిందని అన్నారు. ఉత్పత్తులు మెరుగుపడతాయి మరియు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా దాని ప్రయోజనాన్ని పొందుతోంది. ప్రపంచ రాజకీయ వేదికపై భారతదేశం యొక్క విశ్వసనీయత పెరుగుతోంది, మన పై అంచనాలను పెంచుతుంది, అటువంటి పరిస్థితిలో మనందరి బాధ్యత మరింత పెరుగుతుంది. నేడు భారతదేశ దృశ్యం మారిపోయింది, ఇప్పుడు భారతదేశం దిగుమతి చేసుకునే దేశం కాదు, ప్రపంచం మన నుండి సహకారాన్ని ఆశిస్తోంది.

వ్యవసాయాన్ని ఉన్నతీకరించడం మరియు రైతుల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, 10,000 కొత్త రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఈఖూలు), లక్ష కోట్ల విలువైన వ్యవసాయ మౌలిక సదుపాయాలు కల్పన వంటి అనేక ముఖ్యమైన పథకాలను ప్రారంభించిందని కేంద్ర మంత్రి శ్రీ తోమర్ అన్నారు. వాతావరణ మార్పుల సవాళ్లను కలిసి ఎదుర్కోవాలని మరియు పరిష్కరించుకోవాలని కూడా ఆయన నొక్కి చెప్పారు.

శ్రీ తోమర్ ప్రగతిశీల రైతులకు అవార్డులు అందజేసి ప్రచురణలను విడుదల చేశారు. ఈ ఫెయిర్‌లో ప్రధాన సాంకేతికతలకు సంబంధించిన థీమాటిక్ ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయగా, స్టార్టప్‌లు మరియు వ్యవస్థాపకుల స్టాల్స్ కూడా ఏర్పాటు చేయబడ్డాయి. పూసా ఇన్‌స్టిట్యూట్‌లోని క్షేత్రాలతో పాటు పరిశోధనా సంస్థలను శ్రీ తోమర్ సందర్శించారు. ప్రదర్శన లో గోధుమలు, ఆవాలు, శనగలు, కూరగాయలు, పూలు, పండ్లు వంటి ముఖ్యమైన ఆహార ఉత్పత్తుల ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. రైతులు, పారిశ్రామికవేత్తలు, ఇన్‌పుట్ ఏజెన్సీల స్టాల్స్ కూడా ఉన్నాయి, రైతు కౌన్సెలింగ్ స్టాల్స్ రైతుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. ఐ సీ ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ మరియు డీ ఏ ఆర్ ఈ సెక్రటరీ, డాక్టర్ హిమాన్షు పాఠక్, ఐ ఏ ఏ ఐ డైరెక్టర్, డాక్టర్ ఏ. కే . సింగ్, డాక్టర్ రవీంద్ర వడారియాతో పాటు ఇతర అధికారులు, శాస్త్రవేత్తలు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే సబ్సిడీ ధరలు భరించాలి

-చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్

హైదరాబాద్ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఆ సబ్సిడీ ధరలు భరించాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్ డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఆందోళనలు సిగ్గుచేటు అంటూ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర పెంచితే అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి దొంగే దొంగ దొంగా అని అరుస్తున్నట్టు ఉందని, ప్రభుత్వ ధర్నాలతో పొలిటికల్ మైలేజ్ రాదని అన్నారు. చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.వెంకటేష్ ఎద్దేవా చేశారు. కేంద్రం విధించిన భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలే తప్ప ఆందోళనలు చేయడం విడ్డూరమని వెంకటేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సిలిండర్లను పెట్టుకొని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తీరుకు అద్దం పడుతుందని అన్నారు.

అప్పట్లో కేంద్రం సిలిండర్ ధర పెంచితే వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ పెను భారాన్ని మోసి ప్రజలకు సిలిండర్ ధర తగ్గించి ఇచ్చిన సంఘటన ఒకసారి అదికార పార్టి నాయకులు గుర్తు చేసుకోవాలని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం లోపల ఒక్కటే.. బయట వేరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రజలకు భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మనలుకోవాలే తప్ప ఇలా బహిరంగంగా ఆందోళనలు చేపట్టి ఏం ఉద్ధరించారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న తీరును రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎండగడతారని అన్నారు. అధికార పార్టీ పొలిటికల్ మైలేజీ కోసం డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు సిలిండర్ ధర తగ్గించాలని.. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వమే ఆ సబ్సిడీ ధరలు భరించాలని వెంకటేష్ డిమాండ్ చేశారు..

వైసీపీ కీలక నేతకు ఘోర అవమానం..

-ప్లీజ్.. ప్లీజ్ వెళ్లకండని బతిమలాడిన వైనం

వెంకటగిరి మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వెంకటగిరి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని బాలాయపల్లి మండలం జయంపులో వైసీపీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. అయితే సమావేశానికి రాకుంటే, పథకాలు రావంటూ చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తునే ప్రజలను తరలించారు. వారినే వైసీపీ కార్యకర్తలుగా చూపే ప్రయత్నం చేశారు. సభకు తరలించారు.. కూర్చోబెట్టారు ఇంతవరకూ అంతా ఓకే కానీ.. నిమిషాల వ్యవధిలోనే మొత్తం సీన్ మారిపోయింది. సమావేశం ప్రారంభమైన కాసేపటికే సభకు ఒక్కొక్కరుగా ఇంటిబాట పట్టారు. తీరా చూస్తే సభలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. గుంపులు, గుంపులుగా జనాలు వెళ్తుండగా రాంకుమార్ రెడ్డితో పాటు.. వైసీపీ నేతలు ' అయ్యో.. వెళ్ళకండి.. కూర్చోండి... ప్లీజ్.. ప్లీజ్' అని బతిమలాడినా ఒక్కరు కూడా లెక్కచేయకుండా సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో నేదురుమల్లికి పరువు పోయినట్లు అయ్యిందని అభిమానులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారట. ఇంకొందరైతే నిజంగా ఇది ఘోర అవమానం అని ఫీలవుతున్నారట. అటు ఈ వ్యవహారంపై నియోజకవర్గంలో పెద్ద ఎత్తునే చర్చ జరుగుతోందట. దీనిపై చిత్రవిచిత్రాలుగా జనాలు మాట్లాడుకుంటున్నారట.

సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించే భారీ బహిరంగ సభల్లోనే జనాలు, కార్యకర్తలు తుర్రుమంటున్నారని ఈ మధ్య విజువల్స్‌తో సహా చాలానే చూశాం. అయితే సీఎం సభల నుంచే వెళ్తున్నారుగా.. ఇక ఎమ్మెల్యేలు, నేతలు సమావేశాల్లో వెళ్లడం పెద్ద విషయమేమీ కాదని కొందరు పార్టీ ముఖ్యనేతలు చర్చించుకుంటున్నారట. వెంకటగిరి నియోజకవర్గ బాధ్యతలను అప్పగించిన తర్వాత నేదురమల్లికి ఎవరూ సహకరించట్లేదని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ముఖ్య అనుచరులు చాలా హర్ట్ అయ్యారట. ఎన్నికలకు ఇంకా చాలా రోజులు ఉండగానే పరిస్థితులు ఇలా ఉంటే.. ఎలక్షన్ దగ్గరపడితే ఎలా ఉంటుందో ఏంటో మరి..!

ప్రజల భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ : ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కర్నూల్, మార్చి 3: కర్నూల్ ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సెంటర్ లో ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ హాజరై ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మొదటి సారిగా కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసు విభాగం వారు ట్రాఫిక్ మిత్ర కార్యక్రమంను ఏర్పాటు చేశారన్నారు. ట్రాఫిక్ మిత్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లా ప్రజలను, పౌరులను పోలీసు సేవలలో భాగస్వామ్యం చేయడమే అన్నారు. కర్నూలు ప్రజలు, యువత కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు వెళ్ళి మంచి సేవలందించే భావంతో పని చేయాలన్నారు. ఏక్కడైనా కళ్ళముందు వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫోటో తీసి http://kurnoolpolice.in/trafficmitra/ ను క్లిక్ చేసి అందులో అప్ లోడ్ చేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడినట్లు పంపించిన ఫోటోలు, విడియోల ను కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు విచారణ , నిర్ధారణ చేసి చలనా విధిస్తారన్నారు. ప్రతి ఒక్క పౌరుడు పోలీసు అవుతారన్నారు. కర్నూలు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రజల సౌకార్యర్థం ఏవిధంగా సేవలందించాలనే ఆలోచనలు, సలహాలను కూడా పోలీసు వెబ్ సైట్ లో తెలియజేస్తే ఆ దిశ గా పని చేసే విధంగా చేస్తామన్నారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో 70 మందికి పైగా ఉంటారన్నారు. కర్నూలు జనభా 7 లక్షల దాకా ఉండవచ్చన్నారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ప్రతి చోట ఉండి విధులు నిర్వహించడం కష్టమన్నారు. ప్రజలు, యువత కూడా సహకారం అందించాలన్నారు. అందరూ కూడా కళాశాలల్లో, పాఠశాలలో విద్యార్థులకు కూడా ఈ ట్రాఫిక్ మిత్ర కార్యక్రమం గురించి తెలియజేయాలన్నారు. కర్నూలులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, ట్రాఫిక్ నిబంధనలు కట్టు దిట్టంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రజలు సైతం కర్నూలు పో

'పర్యటన రంగాన్ని మిషన్ మోడ్‌లో అభివృద్ధి చేయడం' అనే అంశంపై ఏర్పాటైన బడ్జెటు అనంతర వెబినార్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 3:"పర్యటన రంగాన్ని మిషన్ మోడ్ లో అభివృద్ధి పరచడం" అనే అంశం పై ఏర్పాటైన బడ్జెటు అనంతర వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావశీలమైన విధం గా అమలు పరచడం కోసం ఉపాయాల ను మరియు సూచనల ను కోరుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బడ్జెటు అనంతర వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ ఏడో వెబినార్ గా ఉంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ప్రస్తుతం 'న్యూ ఇండియా' ఒక నవీన శ్రమ సంస్కృతి లో ముందంజ వేస్తోందన్నారు. ఈ సంవత్సరం బడ్జెటు పై భారతదేశం యొక్క ప్రజానీకం వ్యక్తం చేసిన ప్రశంసల పట్ల సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇది వరకటి శ్రమ సంస్కృతి ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, అదే కొనసాగివుండి ఉంటే గనక ఈ తరహా లో బడ్జెటు కు ముందు, బడ్జెటు సమర్పణ తరువాత బడ్జెటు తో అనుబంధం ఉన్న వర్గాల తో చర్చించాలని ప్రస్తుత ప్రభుత్వం చేసినటువంటి వినూత్నమైనటువంటి ఆలోచన ప్రసక్తే ఉండేది కాదు అన్నారు. ఈ వెబినార్ ల ప్రధాన ఉద్దేశ్యం బడ్జెటు యొక్క ఫలితాలు వీలైనంత ఎక్కువ గా ఉండేటట్లు గా చూడటం తో పాటు గా బడ్జెటు ప్రతిపాదనల ను అనుకున్న కాలం లోపల అమలు పరచాలి అనేది కూడా ను అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "ఈ వెబినార్ లు బడ్జెటు లో నిర్దేశించుకొన్నటువంటి లక్ష్యాల ను సాధించడం లో ఒక ఉత్ప్రేరకం గా పని చేస్తాయి" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. 20 సంవత్సరాల కు పైబడి ప్రభుత్వ అధినేత గా పాటుపడుతున్న అనుభవం తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొనే ఏ వ్యూహాత్మక నిర్ణయాలతో అయినా వాటితో అనుబంధం కలిగిన వర్గాలు అన్నీ కూడా ఒకే తాటి మీద కు వచ్చి పనిచేసినట్లయితే గనక ఆశించిన ఫలితాల ను అనుకున్న కాలం లోపల సాధించవచ్చును అని ఉద్ఘాటించారు. ఇంతవరకు జరిగిన బడ్జెటు అనంతర వెబినార్ ల ద్వారా అందిన సూచన లు సలహా ల పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశం లో పర్యటన రంగాన్ని వినూత్న శిఖరాల కు తీసుకొని పోవడాని కి మూస ధోరణి కి భిన్నం గా ఆలోచనలు చేస్తూ, ముందస్తు గా ప్రణాళిక సిద్ధం చేసుకోవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. పర్యటక స్థలాల ను అభివృద్ధి పరచే కంటే ముందు తీసుకోవలసిన జాగ్రతచర్యల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఆ ప్రదేశం లోని అవకాశాలు ఎలా ఉన్నాయి?, ఆ ప్రదేశాని కి ఎంత సులభం గా చేరుకోవచ్చు అనే అంశాల తో పాటు గా ఆ ప్రదేశాన్ని గురించి పలువురికి తెలిసే విధం గా ఏయే కొత్త మార్గాల ను అనుసరించాలి అనేటటువంటి విషయాల ను గురించి ప్రస్తావించారు. ఈ మాటల ను తాను తెలియ జేయడం లోని ముఖ్యోద్దేశ్యం ఏమిటి అంటే, అది భవిష్యత్తు కాలాని కి ఒక మార్గసూచీ ని సిద్ధం చేయడం లో సహాయకారి అవుతుందన్నదే అని కూడా ఆయన అన్నారు. దేశం లో పర్యటన రంగాని కి ఉన్న భారీ అవకాశాల ను ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, కోస్తా తీర ప్రాంతాల లో పర్యటన, సముద్రం ఒడ్డుల లో పర్యటన, మడ అడవుల లో పర్యటన, హిమాలయ ప్రాంతాల లో పర్యటన, సాహస యాత్ర ప్రధానమైనటువంటి పర్యటన, వన్యప్రాణి సందర్శన ప్రధానం గా ఉండేటటువంటి పర్యటన, ఇకో-టూరిజమ్, వారసత్వ పర్యటక ప్రదేశాల లో పర్యటించడం, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన, పరిణయ ప్రధానమైన పర్యటక స్థలాల ను సందర్శన, సమావేశాల మాధ్యం ద్వారా పర్యటకానుభూతి ని పొందడం మరియు క్రీడా ప్రధానమైన పర్యటనల వంటి వాటి ని గురించి పేర్కొన్నారు. రామాయణ్ సర్ కిట్, బుద్ధ సర్ కిట్, కృష్ణ సర్ కిట్, నార్త్ ఈస్టర్న్ సర్ కిట్, గాంధీ సర్ కిట్ లతో పాటు గురువు ల పరంపర లో ఏర్పడ్డ తీర్థక్షేత్రాల ను గురించి సైతం ఆయన ఉదాహరణలు గా పేర్కొంటూ వీటన్నింటి విషయం లో సామూహికం గా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంవత్సరం బడ్జెటు లో స్ఫూర్తాత్మకమైన భావన తోను మరియు చాలెంజ్ రూట్ లోను భారతదేశం లో కొన్ని పర్యటక ప్రదేశాల ను అభివృద్ధిపరచాలని గుర్తించడం జరిగిందన్నారు. ఈ చాలెంజ్ ప్రతి ఒక్క స్టేక్ హోల్డర్ తోకలసి ప్రయాస చేసేందుకు ప్రేరణ ను అందిస్తుందన్నారు. దీనికోసం, వేరు వేరు స్టేక్ హోల్డర్స్ ను మనం ఏ విధం గా నిమగ్నం చేయవచ్చో అనే అంశం పై సమగ్రమైన చర్చ ను చేపట్టాలి అని శ్రీ నరంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.

టూరిజమ్ అంటే అది దేశం లో అధిక ఆదాయ సమూహాల తో మాత్రమే ముడిపడినటువంటిది అనే ఒక స్వైరభావం అనే కల్పన ను ప్రధాన మంత్రి తోసి పుచ్చారు. యాత్ర లు అనేవి కొన్ని వందల ఏళ్ళు గా భారతదేశం లో సాంస్కృతిక మరియు సామాజిక జీవనం లో ఒక భాగం గా ఉంటున్నాయి. ప్రజలు వారి వద్ద ఎటువంటి తాహతు లేకపోయినా తీర్థయాత్రల కు బయలుదేరే వారు అని ఆయన అన్నారు. చార్ ధామ్ యాత్ర, ను, ద్వాదశ జ్యోతిర్లింగ యాత్ర ను,, 51 శక్తిపీఠాల యాత్ర ను ఉదాహరణలు గా ఆయన చెప్తూ, అవి మన ధార్మిక స్థలాల తో కలుపుతూ నే దేశం లో ఏకత్వ భావన ను కూడా బలపరచేవని తెలిపారు. దేశం లో ఎన్నో పెద్ద నగరాల లో యావత్తు ఆర్థిక వ్యవస్థ ఈ యాత్రల పై ఆధారపడిందని ప్రధాన మంత్రి అన్నారు. యాత్రల ను సాగించే సంప్రదాయం ఏళ్ల నుండి ఉన్నప్పటికీ కూడా ను ఆయా ప్రాంతాల లో కాలానుగుణం గా సౌకర్యాల ను పెంచడం పట్ల శ్రద్ధ లోపించడం శోచనీయం అని ప్రధాన మంత్రి అన్నారు. వందల ఏళ్ళ తరబడి బానిసత్వం మరియు స్వాతంత్ర్యం అనంతర కాలం లో దశాబ్దాల పాటు ఈ ప్రదేశాల ను రాజకీయం గా ఉపేక్షించడం వంటివి దేశాని కి చాలా నష్టం వాటిల్లడానికి ప్రధాన కారణాలు గా ఉన్నాయని ఆయన అన్నారు. "ఈనాటి భారతదేశం ఈ పరిస్థితి ని మార్చుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. సదుపాయాల ను పెంచడం అనేది పర్యటకుల లో ఆకర్షణ పెరగడాని కి కారణం అవుతుందని ఆయన చెప్పారు. వారాణసీ లోని కాశీ విశ్వనాథ్ ధామ్ ను ఆయన ఒక ఉదాహరణ గా పేర్కొంటూ, ఆ ప్రదేశం లో పునర్ నిర్మాణ పనులు జరగక ముందు ఒక సంవత్సర కాలం లో ఆ ఆలయాన్ని సందర్శించే వారి సంఖ్య దాదాపు గా 80 లక్షలు గా ఉంది, నవీకరణ అనంతరం కిందటి ఏడాది లో యాత్రికుల సంఖ్య 7 కోట్ల ను మించిపోయింది అన్నారు. కేదార్ ఘాటీ లో పునర్ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడాని కి ముందు కాలం లో కేవలం 4-5 లక్షల మంది బాబా కేదార్ ను దర్శించుకోగా, తరువాతి కాలంలో భక్తజనుల సంఖ్య 15 లక్షల కు పెరిగింది అని కూడా ఆయన వెల్లడించారు. ఇదే మాదిరిగా గుజరాత్ లోని పావాగఢ్ లో మాత కాళిక ను దర్శించుకోవడం కోసం పునరుద్ధరణ పనులు జరుగక ముందు 4 వేల నుండి 5 వేల మంది మాత్రమే వెళ్తుండే వారు కాస్తా తదనంతర కాలం లో యాత్రికుల సంఖ్య 80 వేల కు చేరుకొందన్నారు. సదుపాయాల ను పెంచడం అనేది పర్యటకుల సంఖ్య పై నేరు గా ప్రభావాన్ని కలుగ జేస్తోందని, యాత్రికుల సంఖ్య పెరుగుతోంది అంటే దాని అర్థం ఉపాధి కల్పన కు మరియు స్వతంత్రోపాధి కల్పన కు మరిన్ని అవకాశాలు ఏర్పడుతున్నాయి అనే అని ప్రధాన మంత్రి వివరించారు. ప్రపంచం లో కెల్లా అతి ఎత్తయినటువంటి విగ్రహం అయిన 'ద స్టాట్యూ ఆఫ్ యూనిటీ' ని గురించి కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించి, ఆ విగ్రహం ఏర్పాటు పూర్తి అయిన ఒక ఏడాది కాలం లోపలే 27 లక్షల మంది యాత్రికులు ఆ స్థలాన్ని చూశారు అని వెల్లడించారు. పౌర సదుపాయాలు పెరుగుతూ ఉండడం, చక్కని డిజిటల్ కనెక్టివిటీ, మంచి హోటళ్ళు, ఇంకా ఆసుపత్రులు ఏర్పాటు కావడం, ఎలాంటి చెత్త చెదారం లేకుండా పోవడం మరియు ఉత్కృష్టమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటి తో భారతదేశం లో పర్యటక రంగం అనేక రెట్లు పెంపొందగలదు అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి గుజరాత్ లోని అహమదాబాద్ లో ఉన్న కాంకరియా లేక్ ప్రాజెక్టు ను గురించి కూడా ప్రస్తావిస్తూ, ఆ సరస్సు యొక్క పునరభివృద్ధి పనుల ను చేపట్టడం తో పాటు గా అక్కడి ఫూడ్ స్టాల్స్ లో పని చేసే వారి నైపుణ్యాని కి మెరుగులు దిద్దే కార్యాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలియ జేశారు. ప్రవేశ రుసుము ఉన్నప్పటికీ కూడా ఆ ప్రదేశాన్ని దాదాపు గా 10,000 మంది నిత్యం సందర్శిస్తున్నారు అని ఆయన తెలియజేస్తూ, ఆధునిక మౌలిక సదుపాయాల కు తోడు పరిశుభ్రత ముఖ్యం అని నొక్కి చెప్పారు. "ప్రతి పర్యటక ప్రదేశం తనది అయినటువంటి రాబడి నమూనా ను రూపొందించుకోవచ్చు" అని ప్రధాన మంత్రి అన్నారు.

"మన గ్రామాలు పర్యటన కేంద్రాలు గా మారుతున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. మారుమూల పల్లెల లో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నందువల్ల ఆ గ్రామాలు పర్యటన చిత్రపటం లోకి ఆ గ్రామాలు కూడా చేరుతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. సరిహద్దు వెంబడి ఉన్నటువంటి పల్లెల కోసమని కేంద్ర ప్రభుత్వం వైబ్రాంట్ విలేజ్ స్కీము ను ప్రారంభించిందని ఆయన చెప్తూ, హోం స్టేస్, చిన్న హోటళ్ళు, రెస్టరాన్ ల వంటి వ్యాపారాల కు సమర్థన ను అందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

భారతదేశం లో విదేశీ యాత్రికుల సంఖ్య పెరుగుతూ ఉండడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రత్యేకం గా ప్రస్తావిస్తూ, భారతదేశం పట్ల ఆకర్షణ పెరుగుతోంది, గత ఏడాది జనవరి నెల లో 2 లక్షల మంది విదేశీ యాత్రికులు తరలి రాగా, ఆ సంఖ్య తో పోలిస్తే ఈ సంవత్సరం జనవరి లో భారతదేశాని కి వచ్చిన విదేశీ యాత్రికుల సంఖ్య 8 లక్షలు గా ఉంది అని తెలిపారు. అటువంటి యాత్రికుల వివరాల ను దగ్గర పెట్టుకొని, గరిష్ఠ స్థాయి లో డబ్బు ను ఖర్చు పెట్టే స్తోమత కలిగిన యాత్రికుల ను దేశం లోకి వచ్చేటట్లు గా ఆకర్షించడం కోసం ఒక ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించాలని సూచించారు. భారతదేశాని కి విచ్చేసే విదేశీ యాత్రికులు సగటు న 1700 యుఎస్ డాలర్ ను వెచ్చిస్తుంటారని, అదే అంతర్జాతీయ ప్రయాణికులు అమెరికా లో అయితే గనుక సరాసరి 2500 యుఎస్ డాలర్ ను ఖర్చు చేస్తారని, ఆస్ట్రేలియా లో ఈ మొత్తం 5000 డాలర్ వరకు ఉంటుందని ఆయన వివరించారు. "అధికం గా డబ్బు ను ఖర్చు పెట్టే పర్యటకుల కు భారతదేశం మరెంతో అందించ గలుగుతుంది" అని ఆయన చెప్పారు. ఈ భావన తో జత పడడం కోసం ప్రతి ఒక్క రాష్ట్రం తన పర్యటన సంబంధి విధానాన్ని మార్చుకోవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. పక్షి సమూహాల ను చూస్తూ ఆనందించే వారు దేశం లో నెలల తరబడి బస చేస్తుంటారు అని ఆయన ఒక ఉదాహరణ గా చెప్తూ, అటువంటి తాహతు ఉన్న, అటువంటి స్తోమత లు ఉన్న పర్యటకుల ను ఆకట్టుకోవడం కోసం విధానాల ను రూపొందించాలని నొక్కి చెప్పారు.

పర్యటన రంగాని కి ఎదురయ్యేటటువంటి మౌలికమైన సవాలు ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, ఇక్కడ వృత్తి కౌశలం కలిగినటువంటి తగినంతమంది టూరిస్ట్ గైడ్ లు లేరని, గైడ్ స్ కోసం స్థానిక కళాశాల లలో సర్టిఫికెట్ కోర్సు ల ను నిర్వహించవలసిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పారు. ఒక ఫలానా పర్యాటక ప్రదేశం లో పని చేస్తున్న గైడ్ లకు ఒక యూనిఫార్మ్ గాని లేదా ప్రత్యేకమైన దుస్తులు గాని ఉన్నట్లయితే పర్యటకులు వారిని తొలి చూపు లోనే గుర్తు పట్టగలుగుతారని ఆయన సూచించారు. ఒక టూరిస్టు మనస్సు లో ఎన్నో ప్రశ్నలు ఉంటాయి; ఆ ప్రశ్నలు అన్నింటి కీ సమాధానాల ను రాబట్టుకోవడం లో వారి కి గైడ్ లు తోడ్పడవచ్చని ప్రధాన మంత్రి అన్నారు.

దేశం లోని పాఠశాల విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులు ఈశాన్య ప్రాంతాల కు ప్రయాణించేటట్టు వారిని ప్రోత్సహించాలని కూడా ప్రధాన మంత్రి నొక్కిచెప్తూ, దీని ద్వారా మరింత ఎక్కువ మంది చైతన్యవంతులవుతారని, పర్యటకుల కోసం మౌలిక సదుపాయాల ను, సౌకర్యాల ను అభివృద్ధి పరచడం మొదలవుతుందని ఆయన వివరించారు. వివాహాల కోసం ప్రత్యేకం గా కొన్ని ప్రదేశాల ను తీర్చిదిద్దాలని, అదే విధం గా క్రీడా ప్రధానమైన ప్రదేశాల ను కూడా తీర్చిదిద్దాలని ఆయన ఉద్ఘాటించారు. 50 పర్యటన ప్రదేశాల ను అభివృద్ధి పరచాలని, అదే జరిగితే ప్రపంచం అంతటి నుండి ప్రతి యాత్రికుడు, ప్రతి యాత్రికురాలు భారతదేశాన్ని తప్పక సందర్శిస్తారని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. పర్యటక ప్రదేశాల కు సంబంధించిన ఏఫ్స్ ను ఐక్య రాజ్య సమితి లో గుర్తింపు ను పొందినటువంటి అన్ని భాషల లోను అభివృద్ధి పరచాలి అని కూడా ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఈ వెబినార్ పర్యటన రంగాని కి సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని గంభీరం గా పరిశీలించి, మెరుగైన పరిష్కార మార్గాల ను సూచించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. "వ్యవసాయం, స్థిరాస్తి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఇంకా వస్త్రాల రంగాల వలెనే పర్యటన రంగం లో సమాన అవకాశాలు ఉన్నాయి." అని ప్రధాన మంత్రి అన్నారు.



హిజాబ్ పిటిషన్‌పై విచారణను తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కర్ణాటక లోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షలకు హిజాబ్ ధరించి హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ పిటిషన్లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని హోళీ సెలవుల తర్వాత ఏర్పాటు చేస్తామని చెప్పింది. ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతించాలని కర్ణాటకలోని విద్యా సంస్థలకు ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై అత్యవసర విచారణ జరిపేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై చంద్రచూడ్ తిరస్కరించారు. హోళీ పండుగ సెలవుల తర్వాత ఈ అంశంపై విచారణ జరిపేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. సెలవులు ముగిసిన వెంటనే ఈ పిటిషన్లను విచారణాంశాల జాబితాలో చేర్చుతానని చెప్పారు. మార్చి 8న హోళీ పండుగ కాగా, సుప్రీంకోర్టుకు మార్చి 6 నుంచి 12 వరకు సెలవులు. తిరిగి సర్వోన్నత న్యాయస్థానం కార్యకలాపాలు మార్చి 13న ప్రారంభమవుతాయి. కర్ణాటకలో పరీక్షలు మార్చి 9 నుంచి ప్రారంభమవుతాయి. పిటిషనర్ల తరపున వాదనలు వినిపించిన న్యాయవాది మాట్లాడుతూ, మార్చి 9 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ, "మీరు చివరి రోజున వస్తే నేనేం చేయగలను?" అని ప్రశ్నించారు. పిటిషనర్ల తరపున వాదిస్తున్న ఇతర న్యాయవాదులు మాట్లాడుతూ, గడచిన రెండు నెలల్లో రెండుసార్లు తాము విజ్ఞప్తి చేశామన్నారు. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పందిస్తూ, "నేను ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తాను. ఈ అంశాన్ని లిస్ట్ చేస్తాను" అన్నారు. న్యాయవాది మాట్లాడుతూ, "పరీక్షల సంగతి ఏమిటి" అన్నారు. సీజేఐ స్పందిస్తూ, "మీ ప్రశ్నలకు నేను సమాధానం చెప్పలేను" అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల్లో హిజాబ్ ధరించడంపై నిషేధం విధించని, దీనివల్ల హిజాబ్ ధరించి పరీక్షలకు హాజరయ్యేందుకు విద్యార్థినులను అనుమతించబోరని, వెంటనే తమ పిటిషన్లపై విచారణ జరపాలని సుప్రీంకోర్టును పిటిషనర్లు కోరుతున్నారు. 2022 అక్టోబరులో ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో ఓ న్యాయమూర్తి ప్రభుత్వ ఆదేశాలను సమర్థించగా, హిజాబ్ అనేది వ్యక్తిగత ఎంపిక అని, ఎంపిక చేసుకునే అవకాశాన్ని అణచివేయరాదని మరొక న్యాయమూర్తి చెప్పారు. దీంతో త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తానని సీజేఐ గతంలో చెప్పారు.

స్వతంత్ర సమరయోధుడు కుటుంబానికి వివిధ వర్గాల మద్దతు

సంగారెడ్డి మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: స్వతంత్ర సమరయోధుడు కుటుంబానికి అండగా ఉంటాం అని పలు రాజకీయ పార్టీల, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘాల సంపూర్ణ మద్దతు ప్రతతించాయి. స్వాతంత్ర్య సమరయోధుడు కోవూరి మొగలయ్య గౌడ్ 'మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి సంగారెడ్డి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంలో స్వాతంత్ర్య సమరయోధుడు కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఫ్రీడమ్ ఫైటర్ ఆశయాలకు సంపూర్ణ మద్దతుతో తీర్మానం చేసిన పలు రాజకీయ పార్టీలకు, సంఘాలకు, మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ట్రస్ట్ చైర్మన్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటానని, అవినీతికి పాల్పడుతున్నటువంటి దుండగులకు త్వరలో బుద్ధి చెబుతామని అగ్రహం వ్యక్తం చేశారు. మరియు భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగంలో భాగమైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను గౌరవిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు అండగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలోముందుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే శాసన శాఖ, కార్యనిర్వహణ శాఖ, న్యాయశాఖ మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా శాఖ వారి యొక్క విధి విధానాలను ప్రజల సంక్షేమం కోసం నెరవేరుస్తారో అప్పుడే.. అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట పట్టణానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు : కోవూరి మొగలయ్య గౌడ్ నతీమణి కోవూరి మణెమ్మ, న్యాయపూర్వమైన పది ఎకరాల భూసమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్న దుండగులకు త్వరలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ యొక్క సమావేశానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు సంపూర్ణ మద్దతు పలుకుతూ తీర్మాన పత్రాన్ని ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ కు అందజేశారు.

మార్చి 5, 6, 7 తేదీల్లో పూజ్య మాతాజీ ఆరాధన ఉత్సవాలు

యాదగిరి జిల్లా మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సామాజిక బాధ్యతలో భాగంగా గురుపరంపర పూజ్య మాతాజీ ఆరాధన ఉత్సవం మార్చి 5, 6, 7 తేదీల్లో కర్నాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గురుమిటకల్ సమీపంలోని యనగొండి గ్రామం సూర్య నంది క్షేత్రంలో జరుపుకుంటున్నారు. పూజ్య మాతాజీ శ్రీ శ్రీ శ్రీ సద్గురు రూపరహిత అహింస యోగీశ్వర వీరధర్మజ మఠం (మాతా మాణికేశ్వరి) ఆశ్రమ ట్రస్ట్ ఆరాధన ఉత్సవంలో పాల్గొనేందుకు మరియు పుయజ మాతాజీ యొక్క దైవిక ఆశీర్వాదాలను పొందేందుకు భక్తుల అనుచరులు మరియు ఆధ్యాత్మిక ఆకాంక్షలందరినీ ఆహ్వానిస్తోంది. మన భరతవర్షం మానవాళి అవతరించిన కాలం నుండి ఎందరో పండితుల సాధువులను, ఆధ్యాత్మిక నాయకులను ఇంకా ఎందరో మహానుభావులను చూసింది అనేది అందరికీ తెలిసిన విషయమే. ప్లానెట్. మరియు విశ్వ మంతా శాంతినిచ్చే ఆశ మరియు 'వాసుదేవ కుటుంబం భావాన్ని అందించింది మన భరతవర్ష అనేకమంది సద్గురువుల సాధువులను మరియు అనేకమంది ఆధ్యాత్మిక నాయకులను భౌతికంగా మరియు ఆధ్యాత్మికంగా మానవజాతి ఉద్ధరణకు అందించింది. ఈ పవిత్ర ప్రక్రియలో సద్గురువు శ్రీశ్రీశ్రీ సద్గురు రూపరహిత అహింస యోగీశ్వర వీర ధర్మజ మాత మాత మాణికేశ్వరి) సూర్య నంది ఖేష్టెం, మాణిక్ గిరి, యాద్గిరి జిల్లా, కర్నాటక 1940 నుండి ఉన్నారు. పూజ్య మాతాజీ అహింస పర్మో ధర్మ యొక్క దైవిక సందేశాన్ని ప్రచారం చేయడం మరియు వివిధ రాష్ట్రాల నుండి అనేక లక్షల మంది ప్రజలు భక్తులు మరియు అనుచరులుగా మారడం మరియు వారి రోజువారీ ఆహారం కోసం ఏ అమాయక జంతువులకు హాని కలిగించకుండా ధర్మబద్ధంగా జీవించడం ప్రారంభిం చడం అందరికీ తెలిసిందే. పూజ్య మాతాజీకి ఎలాంటి పరిచయం అవసరం లేదు, ఎందుకంటే ఆమె ఆహారం లేకుండా మరియు పల్చని గాలిలో జీవించడానికి ఏకైక ఆహారం పూజ్య మాతాజీ యొక్క జీవితమంతా లెక్కించలేని భక్తులకు అద్భుత కార్యాల సమూహం మరియు ప్రతి భక్తుడు అంతిమ ఆధ్యాత్మిక ఆనందం, జ్ఞానం మరియు ఆనందాన్ని అనుభవించాడు. ఆధ్యాత్మిక ప్రయాణంలో పూజ్య మాతాజీ మార్చి 2020లో లింగనిష్ఠ యొక్క ఆధ్యాత్మిక పరిపూర్ణత యొక్క అత్యున్నత స్థితిని పొందారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం మార్చి లేదా ఫాల్గుణ మాస త్రయోదశిలో పూజ మాతాజీ ఆరాధన ఉత్సవం జరుగు తోంది.' అహిస్మా పర్మో ధర్మ' సందే శాన్ని మరియు మొత్తం మానవాళికి పరస్పర సోదరభావాన్ని ప్రచారం చేయ డానికి పెద్ద ఎత్తున జరుపుకుంటారు.

జనగణనలో కుల గణనకై ప్రతిపక్షాలు ఒక్కటై కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- ప్రతిపక్షాలు ? వచ్చే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలి

-రాజ్య సభ సబ్యులు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

సంగారెడ్డి మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జనగణనలో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, అలాగే రైల్వే, ఎల్.ఐ.సి, బి.హెచ్.ఈ.ఎల్, బి.డి.ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని రాజ్య సభ సబ్యులు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యఅన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసారు. అందుకు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. నేడు సంగా రెడ్డి జిల్లా సదాశివ పేట లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి వచ్చే నెల ఫిబ్రవరిలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరిం చాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా జనగణన చేపట్టబో తుంది. జన గణ పట్టికలో 34 కాలమ్స్ పెట్టడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకించడం దుర్మార్గం. ఒక్క రూపాయి అదనపు ఖర్చు లేకుండా దేశంలోని కులాల వివరాలన్నీ వస్తాయి. ఎందుకు ఃఏఖ ప్రభుత్వం అంగీకరించడం లేదు. దేశంలోని 70 కోట్ల మంది బి.సి లకు అభివృద్ధి చేయకుండా భారతదేశం అగ్రదేశంగా తయారవుతుందా ఎందుకింత బి.సి ల పట్ల కక్షా! వివక్షా ! బి.సి ల పట్ల కేంద్ర ప్రభుత్వం తన విధానా

రూరల్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి నిరసిస్తూ శుక్రవారం వేములవాడ తెలంగాణ చౌక్ వద్ద ప్రజా ప్రతినిధులు, మహిళలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి , సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని, గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో సామాన్యులపై భారం మోపుతున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచింద అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నదని, తెలంగాణ మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ ధర 400 ఉంటే నేడు 1200లకు చేరిందని, కేంద్రం అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తికావడంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి పేద మధ్యతరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు వ్యవసాయానికి ఉచిత కరెంట్ లతో తెలంగాణలో ఆకలి కేకలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి మోడీ పెట్రోల్, గ్యాస్, నిత్యాసర సరుకులు పెంచి దేశ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ జెడ్పీటీసీ ఏష వాణి – తిరుపతి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం హన్మండ్లు, రూరల్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కటకం మల్లేశం, వ్యవసాయ మార్కెట్ వైస్ చేర్మెన్, వెలమ బల్రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పొలస నరేందర్, శ్రీనివాస్ యచమనేని శ్రీనివాస్, దొంతుల అంజనికుమార్ పిట్టల వెంకటేశం, కౌన్సిలర్లు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సర్పంచులు అడ్డిక జైపాల్ రెడ్డి, పండుగు తిరుపతి, ఎంపీటీసీ మల్లారం తిరుపతి, యువజన విభాగం నాయకులు ప్రవీణ్, పసుల అంజి, ఎడపెల్లి మహేష్, మైలారం రాము, రోమాల ప్రవీణ్, గుడిసె అరుణ్, సాయి,పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

–అర్బన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని

నిరసిస్తూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు వేములవాడ–సిరిసిల్ల నంది కమాన్ చౌరస్తా వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జెడ్పిటిసి మ్యాకల రవి మాట్లాడుతూ వంట గ్యాస్ ధరల పెరుగుదలతో సగటు మధ్యతరగతి కుటుంబాల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని విమర్శించారు. తాజాగా గృహ అవసరాల సిలిండర్ పై 50 రూపాయల పెంపు సామాన్యుడికి గుదిబండల మారిందని, వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధర ఒకేసారి ఏకంగా 350 రూపాయలు పెరగడంపై హోటల్లు, చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, పార్టీ మండల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఊరడి రాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

టీటీడీ సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయండి : ఈవో

తిరుమల, మార్చి 2: తిరుమలకు వచ్చే భక్తుల నుంచి ఎవరైనా టీటీడీ సిబ్బంది(బిట ాబిజీటట)డబ్బులు డిమాండ్ చేస్తే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈవో ధర్మారెడ్డి సూచించారు. దయల్ యువర్ ఈవో (ఆతిజీశ్రీ ఎనీబీతీ ఇూ) కార్యక్రమంలో భాగంగా భక్తుల నుంచి వచ్చిన ఫి ర్యాదులపై ఆయన స్పందించారు.

తిరుమల కొండపై గదులు ఖాళీ చేసే సమయంలో అక్కడి సిబ్బంది డబ్బులు అడుగుతున్నారని ఓ భక్తుడు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా డబ్బులు ఎవరికీ ఇవ్వవద్దని ఈవో సూచించారు.

శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీతో మరింత పారదర్శకంగా, వేగంగా సేవలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఎండ కారణంగా భక్తులకు కాళ్లు కాలకుండా వైట్ పెయింట్, మ్యాట్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతిరోజు జలప్రసాద కేంద్రాల్లో నీటిని పరీక్షించిన తరువాతే నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు.

గదుల కేటాయింపు కేంద్రాల వద్ద త్వరలో తక్కువ ధరకు టప్పర్ వేర్, రాగి బాటిళ్ళను అందుబాటులో ఉంచుతామని ఈవో వెల్లడించారు. శ్రీ పద్మావతి చిన్న పిల్లల గుండె ఆసుపత్రిలో నెల రోజుల్లోనే రెండు గుండెమార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి గుండెను దానం చేయడానికి వారి కుటుంబ సభ్యులు ముందుకురావాలని పిలుపు నిచ్చారు.

ఏపీలో పెట్టుబడులు పెట్టండి. మీకు ఏ భయం లేదు

–నాదే అభయం.. నేనున్నాను నాదే భరోసా..సిఎం జగన్

విశాకపట్టణం మార్చ్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(;ఏపీలో పెట్టుబడులు పెట్టండి. మీకు ఏ భయం లేదు. నాదే అభయం. నేనున్నాను నాదే భరోసా అంటూ ముఖ్యామంత్రి హోదాలో జగన్ గట్టిగానే నమ్మకం పెంచారు. మీ పెట్టుబడులకు మా ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. మీరు పెట్టుబడులు ఏ పేచీ లేకుండా పెట్టుకోవచ్చు అంటూ వైసీపీ ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు.ఏపీలో అద్భుతమైన పారిశ్రామిక పాలసీని రూపకల్పన చేశాం ఏమి కావాలో అన్నీ ఇస్తాం ఏపీలో లేనిది లేదు నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి ఇక భౌగోళికంగా చూస్తే ఏపీ అన్ని విధాలుగా భద్రంగా ఉంటుంది. అనుకూలంగా ఉంటుంది. శ్రేయస్కరంగా ఉంటుంది అని జగన్ చెప్పుకొచ్చారు.ఏపీలో ఇప్పటికే ఆరు పోర్టులు ఉన్నాయి మరో నాలుగు పోర్టులు రాబోతున్నాయని జగన్ ఏపీ అభివృద్ధి గురించి వివరించే ప్రయత్నం చేశారు. ఏపీలో యూత్ టాలెంట్ కి ఎక్కడా ధోకా లేదు. వారు అంతా కష్టించి పనిచేసే వారే. సోమానవ వనరులు దండీగా ఉన్నాయని జగన్ చెప్పారు.ఏపీ నుంచి ఎగుమతులు పెగిరాయి. అవి ఇంకా రెట్టింపు కానున్నాయి. ఇది ఏపీ ప్రగతిని ఒక నిదర్శనం అని జగన్ గుర్తు చేశారు. ఇక దేశవ్యాప్తంగా పదకొండు పారిశ్రామిక కారిడార్లు వస్తున్నాయని అందులో ఏపీలోనే మూడు ఉన్నాయని ఆయన వివరించే ప్రయత్నం చేశారు.ఏపీకి పెట్టుబడులు వెల్లువలా రావడం ఖాయమని పెట్టుబడుల సదస్సులో ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏపీకి ఇన్వెస్టర్స్ దేశ విదేశాల నుంచి వస్తున్నారని పదమూడు లక్షల కోట్ల రూపాయల దాకా పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని జగన్ వివరించారు. ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని ఆయన అంటున్నారు.ఏపీ ఏ రాష్ట్రానికి తీసిపోదని దేశంలో అత్యంత కీలకమైన పాత్రను ఏపీ పోషిస్తోందని జగన్ చెప్పడం విశేషం. ఏపీ అభివృద్ధి ఈ రోజు దేశంలో చర్చగా ఉందని రానున్న రోజుల్లో ఏపీ దేశంలో ముందంజలో ఉండబోతోంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా మంచి పారిశ్రామిక విధానాన్ని తమ ప్రభుత్వం రూపకల్పన చేసింది అని జగన్ తెలిపారు.ఏపీలో ప్రధానంగా ఇరవై కీలకమైన రంగాలు ఉన్నాయని పెట్టుబడులు పెట్టేందుకు ఇవి ఎంతో అనుకూలమని అరుదైన రంగాలు కూడా దేశంలో ఏపీలోనే ఉన్నాయని ఆయన చెప్పడం గమనార్హం. ఏపీకి వచ్చిన వారు వెనక్కి పోరు మీ పెట్టుబడులకు నా పూచీ కత్తు అంటూ జగన్ ఇన్వెస్టర్లను ఆకట్టుకునే ప్రసంగమే చేశారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి.. పెద్దపల్లి ఏసీపీ మహేష్

కరీంనగర్, మార్చి 3: క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకొని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పెద్దపల్లి ఏసీపీ మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో జరుగుతున్న కేసీఆర్ క్రికెట్ కప్ పోటీల్లో భాగంగా క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. క్రీడా పోటీల వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యం బహిర్గతమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ తోపాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించి పాఠశాలకు, తల్లితండ్రులకు పేరు తేవాలి

–డిఎస్పీ నాగేంద్ర చారి

– గౌతమ్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన డిఎస్పీ

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా డీఎస్పీ నాగేంద్ర చారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. పాఠశాలను విజయవంతంగానడవడం అభినందనీయమని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ఎంపీపి బూర వజ్రమ్మ బాబు, కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణి, పాఠశాల చైర్మన్ వెంకట్ నారాయణ, ప్రిన్సిపల్ తాటికొండ రమేష్ తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకం

–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాని జిల్లా ఎస్పీ హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

డయల్ 100కు కాల్ చేయగానే పోలీసులు వచ్చి సమస్య పరిష్కరిస్తారని, ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటిపై నిఘా ఉంచాలన్నారు. సస్పెక్ట్, రౌడీ, కేడి, డిసిలను, విధిగా పాయింట్స్ బుక్స్ తరచుగా చెక్ చేయాలన్నారు. ప్రాపర్టీ సంబంధిత నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్స్ అధికారుల పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాదితులకి వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించే విధంగా సేవలు అందించాలని, బ్లూ కోల్ట్స్ పెట్రో కార్ సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా అత్యవర సేవలు అయిన రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, పట్టణాల, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబందించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది లేదా పెట్రోల్ వెహికల్స్ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు అందించాలన్నారు. ప్రజలలో భద్రతభావం పెంపొందిస్తూ నేరస్థులకు నేరం చేస్తే పట్టుబడుతామనే భయం కల్గించే లక్ష్యంతో బ్లూ కోల్ట్స్ సిబ్బంది విభాగంలోని అధికారులు తమ ఏరియా పై సమగ్ర సమాచారం కలిగి ఉండి ఆప్రాంత ప్రజల రక్షణకు భరోసా కల్పించాలని అన్నారు.గస్తీ తిరుగుతున్న ఏరియా నుండి రిపోర్ట్ చేయబడిన అన్ని డయల్100 ఫిర్యాదులను నిర్ణిత సమయంలో అటెండ్ చేయడంతో పాటు బాధితులకు సత్వర సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ వెంకటేష్, బ్లూకోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

–పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామిజీ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ ఆదివారం వేములవాడ పట్టణంకు పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని, సంకెపల్లి నుండి వేములవాడ వరకు పాదయాత్ర నిర్వహిస్తారని, సాయంత్రం ఏడు గంటలకు పాత ఆంధ్ర బ్యాంకు ముందు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పట్టణ సమస్యల గురించి సమస్యలపై, పెండింగ్లో ఉన్న సమస్యలు, బిఆర్ఎస్ చేస్తున్న మోసాలు, కేంద్రంలో బిజెపి చేస్తున్న మోసాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఇట్టి బహిరంగ సభకు ప్రజలు, నాయకులు, మేధావులు బలహీనవర్గాలు పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, చంద్రగిరి శ్రీనివాస్, నాగుల రాము గౌడ్, మండే రాజు, వనపర్తి శంకర్, మర్రిపల్లి రాజు, కనుక రాకేష్, బొజ్జభారతి, తోటలహరి, సూగురి లక్ష్మి, గణేష్, కూర దేవయ్య, నరేష్, లింగంపల్లి కిరణ్, మహేష్, పల్లంరాజు, సాయి, అంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన కోటి మందికి పైగా రైతులు

న్యూఢిల్లీ, మార్చి 3:ఖరీఫ్ పంట కాలం 2022-23 (ఖరీఫ్ పంట)లో జరిగిన ధాన్యం సేకరణ వల్ల దేశంలో కోటి మందికి పైగా రైతులు ప్రయోజనం పొందారు. 01.03.2023 వరకు సుమారు 713 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం 146960 కోట్ల రూపాయలను కనీస మద్దతు ధర రూపంలో నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది.

ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లకు జరిగేలా చూసేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. సేకరించిన ధాన్యానికి సంబంధించి బియ్యం పంపిణీ కూడా పురోగతిలో ఉంది, సేకరించిన 713 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గాను 01.03.2023 వరకు సెంట్రల్ పూల్ లో 246 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు చేరాయి. ప్రస్తుతం దేశ అవసరాలకు సరిపడా బియ్యం నిల్వలు సెంట్రల్ పూల్ లో అందుబాటులో ఉన్నాయి.

ప్రస్తుత 2022-23 ఖరీఫ్ పంట పంట కాలంలో సుమారు 766 ఎల్ఎంటి ధాన్యం (బియ్యం పరంగా 514 ఎల్ఎంటి) ధాన్యం సేకరణ జరుగుతుందని అంచనా. ఖరీఫ్ పంట కాలంలో జరిగిన సేకరణకు 2022-23 రబీ పంట కాలంలో జరిగిన 158 ఎల్ఎంటి ధాన్యం (బియ్యం పరంగా106 ఎల్ఎంటి) సేకరణను కలిపితే 2022-23 ఖరీఫ్ పంట కాలంలో మొత్తం ధాన్యం సేకరణ సుమారు 900 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు

గాయపడ్డ గీత కార్మికుడికి ఆపరేషన్ కొరకు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, మార్చి 3: (నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన నాగేల్లి రాములు గౌడ్ నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి కిందపడి నడుము విరగగా, విషయం తెలుసుకున్న డాక్టర్ గోలి మోహన్ హైదరాబాద్ ఉస్మానియాలో ఆపరేషన్ కొరకు సహకారం అందించారు. శుక్రవారం హైదరాబాద్ వెళ్లి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాములు గౌడ్ ని, కుటుంబ సభ్యులని పరామర్శించారు. కుటుంబ సభ్యులు ఆందోనల చెందకుండా మనో ధైర్యాన్ని కల్పించారు. డాక్టర్లతో మాట్లాడి రాములు గౌడ్ కి సరియైన వైద్యం అందించాలని డాక్టర్లకి సూచించారు. రాములు గౌడ్ కు ఎలాంటి సహాయానికైనా ముందుంటానని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.

ఆహ్వానం

గుంటూరు జిల్లా రచయితల సంఘం

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత

సాహితీ కళారత్న కొణతం నాగేశ్వరరావు రచించిన

గీతరచనాదీపిక

గ్రంథావిష్కరణ సభ

తేది : 12-03-2023 ఆదివారం ఉదయం 10 గం॥లకు

వేదిక : శ్రీ కొరటాల మీటింగ్ హాలు, 2/7 బ్రాడీపేట, గుంటూరు

కార్యక్రమం

సభాధ్యక్షులు : శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య
అధ్యక్షులు, గుంటూరు జిల్లా రచయితల సంఘం

గ్రంథావిష్కర్త : ప్రొ॥ గుజ్జర్లమూడి కృపాచారి
విశ్రాంతాచార్యులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథులు : సరస్వతీ పుత్ర డా॥ భూసురపల్లి వెంకటేశ్వర్లు
హంస అవార్డు గ్రహీత

నటశేఖర తుర్లపాటి రాధాకృష్ణ మూర్తి
కవి, పండితులు, నాటక ప్రయోక్త

గ్రంథ స్వీకర్త : శ్రీ మేళం బాబూరావు
విశ్రాంత వైస్ ప్రిన్సిపల్, హిందూ కళాశాల, గుంటూరు

గ్రంథ సమీక్ష : శ్రీ ఎం. కృష్ణ కిశోర్ భాషాప్రవీణ
శ్రీ కె.జె. రమేష్
ఉపాధ్యక్షులు, గుంటూరు జిల్లా రచయితల సంఘం

నిర్వహణ

ఎస్.ఎం. సుభాని – నానా
ప్రధాన కార్యదర్శి కోశాధికారి

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.